RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 15 అక్టోబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:114

# ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయం

**అన్ని వర్గాలకు సముచితంగా విద్యావకాశాలు**

**వర్గీకరణ ఫలితాలు కండ్లముందు కనిపిస్తున్నాయి**

**విద్యాశాఖ అధికారులతో సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహా**

**డ్రాప్ అవుట్స్ అవకుండా చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రి**

**ఫాకల్టీ, సీనియర్లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహించాలని ఆదేశం**



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో విద్యావకాశాల్లో సామాజిక న్యాయం సాధ్యపడిందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

ఇంతకాలం ప్రొఫెషనల్ కోర్సుల్లో నామమాత్రంగా ఉన్న వర్గాలకు, రిజర్వేషన్ల వర్గీకరణతో ఈ ఏడాది సముచిత ప్రాధాన్యం లభించిందని ఆయన పేర్కొన్నారు.

ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన కులాలకు చెందిన పిల్లలకు కూడా ఈ ఏడాది మెడికల్, ఇంజనీరింగ్ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో సముచిత సంఖ్యలో సీట్లు రావడం సంతోషంగా ఉందని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు.

ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వేషన్ల ప్రకారమే ఈ ఏడాది ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల సీట్లను భర్తీ చేశారు.

ఈ మేరకు ఇంజనీరింగ్, మెడికల్ తదితర కోర్సుల్లో ఆయా వర్గాల విద్యార్థులకు వచ్చిన సీట్లు, ఇతర అంశాలపై విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష చేశారు.

మంగళవారం ఉదయం సెక్రటేరియట్‌లో జరిగిన ఈ సమావేశంలో ఎడ్యుకేషన్ సెక్రటరీ, డాక్టర్ యోగితారాణా, టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్, జేఎన్‌టీయూ వీసీ కిషెన్ కుమార్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ఘంట చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బావురి, మెహతర్, మాంగ్, బేడ బుడగ జంగం, మన్నె, కొలుపులవాండ్లు తదితర అత్యంత వెనుకబడిన కులాల పిల్లలకు ప్రభుత్వ మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీల్లో కన్వీనర్ కోటాలో సీట్లు వచ్చాయని అధికారులు మంత్రికి వివరించారు.

ఎంబీబీఎస్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 41 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 561 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 324 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు.

ఇంజనీరింగ్‌లో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 378 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 8246 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 5466 సీట్లు వచ్చాయని అధికారులు వెల్లడించారు.

ఫార్మసీలో ఎస్సీ గ్రూప్ 1లో ఉన్న కులాల పిల్లలకు 60 సీట్లు, ఎస్సీ గ్రూప్ 2లో ఉన్న కులాల పిల్లలకు 1603 సీట్లు, ఎస్సీ గ్రూప్ 3లో ఉన్న కులాల పిల్లలకు 898 సీట్లు వచ్చాయని అధికారులు తెలిపారు.

గ్రూప్ 2, గ్రూప్ 3 కులాల పిల్లలు తమకు రిజర్వ్ చేసిన సీట్లతో పాటు, ఓపెన్ కేటగిరీలోనూ పెద్ద సంఖ్యలో సీట్లు సాధించారని అధికారులు వెల్లడించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగు వర్గాల అభివృద్ధి విద్యతోనే సాధ్యం అవుతుందని తమ ప్రభుత్వం నమ్ముతోందన్నారు.

ఇందుకు అనుగుణంగానే సీఎం రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు.

రిజర్వేషన్ల వర్గీకరణ ఫలాలు కండ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు.

రిజర్వేషన్ల వర్గీకరణతో ఇన్నాళ్లు గుర్తింపునకు నోచుకోని వర్గాల పిల్లలకు కూడా ఉన్నత విద్యావకాశాలు రావడం సంతోషంగా ఉందన్నారు.

దశాబ్దాల వర్గీకరణ కలను నెరవేర్చుకోవడం, మొదటి ఏడాదిలోనే వర్గీకరణ ఫలాలు ఆయా కులాలకు అందడం మరింత ఆనందాన్ని ఇస్తోందన్నారు.

వర్గీకరణ అనేది అత్యంత వెనుకబడిన కులాల వారికి చేయూతనిచ్చి సామాజిక న్యాయాన్ని సాధించడం కోసమే తప్ప, ఏ కులానికి వ్యతిరేకం కాదు అని తాము మొదట్నుంచీ చెబుతున్నామని, ఎంబీబీఎస్, ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర సీట్ల కేటాయింపుతో ఇది మొదటి ఏడాదిలోనే నిరూపితం అయిందన్నారు.

రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలంటే.. ఇంజనీరింగ్, మెడికల్ అడ్మిషన్లలో సీట్లు పొందిన ఎస్సీ కులాల విద్యార్థులు, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రాప్ అవుట్ అవకుండా చూసుకోవాలని విద్యాశాఖ అధికారులకు మంత్రి సూచించారు.

అత్యంత వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన పిల్లలు ఆర్థిక ఇబ్బందులు, ఇంగ్లీష్ భాష రాకపోవడం వంటి సమస్యలతో ఆత్మన్యూనత భావానికి లోనయ్యే ప్రమాదం ఉందని, ఇది డ్రాప్ అవుట్స్‌కు దారి తీస్తుందని మంత్రి హెచ్చరించారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయా విద్యార్థులు ఆత్మన్యూనతకు లోను అవకుండా చూసుకోవాలన్నారు.

విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.

ప్రత్యేక తరగతుల నిర్వహించాలని, సైకాలజిస్టులతో మోటివేషన్ క్లాసులు చెప్పించాలని సూచించారు.

విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి టీచింగ్ ఫాకల్టీని, సీనియర్ స్టూడెంట్లను మెంటార్లుగా నియమించాలని సూచించారు.

అకాడమిక్స్‌తో పాటు లాంగ్వేజ్, ఇతరత్ర అవసరమైన స్కిల్స్ నేర్పించేందుకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని సూచించారు.

విద్య, వైద్య రంగంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.

## మాగంటి సునీతకు బీఫాం ఇచ్చిన

# కేసీఆర్





**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్,కు పార్టీ అధినేత కేసీఆర్ గారు బి ఫామ్ అందజేశారు. ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరపున 40 లక్షల రూపాయలు చెక్కు ను అందించారు. ఈ సందర్భంగా.. దివంగత మాగంటి గోపీనాథ్ కూతుళ్లు కుమారుడు, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది

## మీనాక్షి నటరాజన్







**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి) అక్టోబర్ 14** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని వెంగల్ రావు నగర్ యూసుఫ్ గూడా కు సంబందించిన ఉప ఎన్నిక భాగంగా బూత్ స్థాయి మీటింగ్ ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యూసుఫ్ గూడా మహమూద్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు..ఈ బుతూ మీటింగ్ ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర మంత్రులు..పొన్నం ప్రభాకర్ ..తుమ్మల నాగేశ్వరావు ..గడ్డం వివేక్ వెంకటస్వామి సీతక్క ..ఎంపీ%ఊ% సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్ కుమార్ మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి .తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్- శివసేన ..తెలంగాణ సంస్కృతి సారథి చైర్మన్-G వెన్నెల .. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ..ఖైరతాబాద్ కార్పొరేటర్&కాంటస్టెడ్ MLA విజయ రెడ్డి కార్పొరేటర్ C.N రెడ్డి .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. .నాయకులు. .పాల్గొన్నారు..ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని మరింత ఘనంగా నిలపడం మనందరి బాధ్యత. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకం అవ్వాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రతి ఓటరుకు చేరవేయాలి. బూత్ స్థాయి నుంచి మన బలం కనిపించాలి,అని పేర్కొన్నారు..ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పాలనలోఅభివృద్ధి చెందుతున్నారు..ఈ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం ప్రతి బూత్ స్థాయి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలి.. మనం కలిసికట్టుగా కష్టపడితే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది," అని ఉత్సాహపరిచారు.

# ఈనెల 18 తేదీన

## గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం నియామక పత్రాలు అందజేస్తారు:రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్, అక్టోబర్ 14: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హెూం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, రిజ్వి, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రజాబలం

15 అక్టోబర్ 2025 బుధవారం

# పాకిస్తాన్ 4 ముక్కలేనా...

అఫ్ఘానిస్థాన్ హెచ్చరికలు, గాజా వివాదం, బలూచిస్థాన్‌లో తిరుగుబాటు, ఆర్థికంగా కుదేలు కావడం వంటి వాటితో ప్రస్తుతం పాకిస్థాన్ తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. నలువైపులా సవాళ్లతో సతమతమవుతున్న పాక్ భవిష్యత్తుపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అఫ్ఘానిస్థాన్ నుంచి వస్తున్న హెచ్చరికలు ఒక వైపు, మరోవైపు గాజా ఒప్పందానికి మద్దతు పలకడంపై సొంత దేశంలోనే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాలు పాక్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. పాక్‌లో వేర్పాటువాద ఉద్యమాలు పెరుగుతున్నాయా? అన్న సందేహాలు వస్తున్నాయి. ఈ పరిస్థితులకు తోడు, "పక్కలో బల్లెం"లా మారిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ రోజుకో దాడితో పాకిస్థాన్‌ను చావుదెబ్బ కొడుతోంది. బలూచిస్థాన్‌లో నిరంతరం కొనసాగుతున్న ఈ తిరుగుబాటు దేశ భద్రతకు పెను సవాలుగా మారింది. అంతేకాకుండా, పాకిస్థాన్ సొంత గడ్డపైనే అనేక ప్రాంతాలలో వేర్పాటువాద ఉద్యమాలు ఇబ్బడిముబ్బడిగా నడుస్తున్నాయి.కిస్తాన్ లోని పలు కీలక నగరాల్లో ప్రస్తుతం తీవ్ర హింస చెలరేగుతోంది. గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ దాడులకు నిరసనగా ౹ఒఖ సంస్థ చేపట్టిన భారీ ర్యాలీ హింసాత్మకంగా మారింది. ఆందోళనకారులు పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతూ పోలీసుల పైకి రాళ్లు రువ్వారు. లాహోర్, ఇస్లామాబాద్, పెషావర్, క్వెట్టాతో సహా దేశంలోని అనేక ప్రాంతాల్లో ఈ హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా, ఇస్లామాబాద్‌లోని అమెరికా ఎంబసీని ముట్టడించేందుకు నిరసనకారులు ప్రయత్నించగా, పోలీసులు వారిని సమర్థవంతంగా అడ్డుకున్నారు. లాహోర్ నగరంలో పోలీసుల కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. అఫ్గానిస్తాన్ తూర్పు కునార్ ప్రావిన్స్‌లోని డ్యూరాండ్ లైన్ వెంబడి, పక్టియా, దక్షిణ హెల్మండ్ వెంబడి ఉన్న పాకిస్తాన్ సైనిక పోస్టులపై దాడులు జరిగాయని తాలిబాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపిందితాలిబాన్ దళాలు తేలిక నుంచి భారీ ఆయుధాలతో దాడి చేశాయని, ఇది ఇరుపక్షాల మధ్య తీవ్రమైన పోరాటానికి దారితీసిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.అఫ్గానిస్తాన్ నుంచి జరిగిన దాడులను పాకిస్తాన్ సైనిక వర్గాలు కూడా ధృవీకరించాయి. బలూచిస్థాన్ లోని అంగూర్ అడ్డా, బజౌర్, కుర్రం, దిర్, చిత్రల్, బారామ్ చాహ్ వంటి ప్రదేశాలపై ఎలాంటి కవ్వింపులు లేకపోయినా తాలిబాన్ దళాలు కాల్పులు జరిపాయని తెలిపాయి.సరిహద్దుకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న పాకిస్తాన్ లోని కుర్రం జిల్లాకు చెందిన ఒక పోలీసు అధికారి మాట్లాడుతూ, ఇరువైపులా భారీ ఆయుధాలతో కాల్పులు జరుగుతున్నాయని, ఇప్పటిదాకా ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు.పాక్‌కు బలూచ్ ఆర్మీ మరింత తలనొప్పులు తెస్తోంది. పాకిస్తాన్ చేతుల్లో నుంచి బలూచిస్తాన్ జారిపోతోంది. ꠰ఒం వరుస దాడులతో పాక్ ఆర్మీ బెంబేలెత్తిపోతోంది. గత కొన్ని రోజులుగా బలూచిస్తాన్‌లో నాన్‌స్టాప్ వార్ జరుగుతోంది. పాక్ సైన్యాన్ని బలూచ్ లిబరేషన్ ఆర్మీ తరుముతోంది. బలూచిస్తాన్‌లో పలు చోట్ల పాక్ ఆర్మీపై ꠰ఒం దాడులు చేస్తోంది. పాక్ పోలీస్ స్టేషన్లను స్వాధీనం చేసుకుని, హైవేలను నిర్బంధించింది. పాకిస్తాన్ పోలీసులను ఖైదు చేసింది. పాక్ ఆర్మీ ఇన్‌ఫార్మర్లను ꠰ఒం ఫైటర్లు అదుపులోకి తీసుకుంటున్నారు. పాక్ బలగాలపై ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. బాంబులతో పాక్ ఆర్మీ వాహనాలను పేల్చివేస్తున్నారు.కోటిన్నర జనాభా ఉన్న బెలూచిస్తాన్.. పాకిస్తాన్‌లోని అతిపెద్ద ప్రాంతం. బొగ్గు. బంగారం లాంటి ఖరీదైన ఖనిజ నిక్షేపాలతో పాటు సహజవాయు నిల్వలు అపారంగా ఉన్నా.. తమకు ప్రయోజనాలు దక్కడం లేదనేది స్థానికుల వాదన. పైగా.. పాకిస్తాన్ ప్రభుత్వం తమపై రాజకీయంగా కక్ష తీర్చుకుంటోందన్న ఆవేదన. వీళ్ల కడుపుమంట నుంచి పుట్టిందే బలూచ్ లిబరేషన్ ఆర్మీ.. బీఎల్ఏ. పాకిస్తాన్ నుంచి విడదీసి బలూచిస్తాన్‌ను స్వతంత్ర దేశంగా ప్రకటించాలన్న డిమాండ్‌తో పాతికేళ్ల కింద ఏర్పాటైన వేర్పాటువాద సంస్థ. పాకిస్తాన్-ఇరాన్ మధ్య విభజించిన ఇరానియన్ జాతి సమూహం. బలూచ్-నివాస ప్రావిన్సులు కేంద్ర ప్రభుత్వాలకు నిరంతరం ఇబ్బందులకు కారణమవుతున్నాయి. సాయుధ స్వాతంత్ర్య ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.పుట్టింది అఫ్ఘన్ నగరం కాందహార్‌లో.. నలుగురితో మొదలై ఇప్పుడు 600 మంది సాయుధులతో మిలిటెంట్ ఆర్గనైజేషన్‌గా ఎదిగింది. మొదట్లో ఆఫ్ఘన్ నుంచే ఎటాకింగ్ షురూచేసేది. తర్వాత పాకిస్తాన్ లోపలికి జొరబడి బెలూచ్ నడిగడ్డ మీద నుంచే సవాల్ విసురుతోంది. ఇప్పుడు పాకిస్తాన్ మిలిటరీకి సమఉజ్జీగా మారి.. ఆ దేశ పాలకుల కంట్లో నలుసుగా మారింది. పాకిస్తాన్ ఎదుర్కొంటున్న అంతర్గత సమస్యల్లో అత్యంత కీలకమైంది బెలూచ్ తిరుగుబాటు బెడద. "పాకిస్తాన్ ఒక వికృతమైన భావజాలమున్న న్యూక్లియర్ కంట్రీ.. ఐసిస్ లాంటి గ్లోబల్ టెర్రరిస్ట్ నెట్‌వర్క్‌కు పాలు పోసి పెంచుతోంది.. ఈ మొత్తం ప్రోగ్రామ్ ఐఎస్ఐ కనుసన్నల్లోనే డిజైనౌతోంది.. మేమైతే సైలెంట్‌గా చూస్తూ కూర్చునేవాళ్లం కాదు? 51 చోట్ల 71 సార్లు దాడులు చేశాం.. ఇప్పుడే సినిమా ఐపోలేదు.." అని పాకిస్తాన్ ఒరిజినల్ షేప్‌ను ప్రపంచానికి చాటి చెబుతోంది బెలూచ్ లిబరేషన్ ఆర్మీ.ఈ పరిణామాలన్నీ గమనిస్తుంటే, పాకిస్థాన్ త్వరలో అనేక ముక్కలుగా విడిపోనుందా అనే ప్రశ్నలు బలపడుతున్నాయి. తీవ్ర ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత, పెరుగుతున్న ఉగ్రవాదం, వేర్పాటువాద ఉద్యమాలు పాకిస్థాన్ సమగ్రతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఈ సవాళ్లను పాకిస్థాన్ ప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుందో, భవిష్యత్తులో ఈ దేశం ఏ దిశగా పయనిస్తుందో?

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం

### ఖమ్మం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ





ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజాబలం) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు సందర్భంగా ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ నాయకులు పాల్గొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గారి గెలుపు కొరకు కృషి చేయాలని కోరారు దివంగత నేత మాగంటి గోపినాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన వ్యక్తి..నాకు ఆయనతో వ్యక్తిగత సంబంధం ఉంది ఆయన మరణం తీరని లోటు ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కరోనా వచ్చి అందరు బయపడుతుంటే గోపినాథ్ ఆయన కార్యకర్తలతో ఖమ్మం వచ్చి కార్పొరేషన్ ఎన్నికల్లో పనిచేసి గెలుపు కొరకు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు ఈ ఉప ఎన్నికల్లో మనం కూడా కష్టపడి పనిచేసి మాగంటి గోపినాథ్ గారి సతీమణి సునీత గారిని గెలిపించి రుణం తీర్చుకోవాలని అన్నారు.

ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలు విసుగుచెంది మరలా కేసీఆర్ ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన దొంగ హామీలు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రైతు బంధు,నిరుద్యోగ భృతి,4వేల పెంషన్,ప్రతి మహిళకు 2500,ఆడపిల్లలకు స్కూటీలు,కళ్యాణలక్ష్మితులం బంగారం ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడుతుందని ఈ విషయాలన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ,బేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్,మండల అధ్యక్షులు వీరు నాయక్,మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి,కార్పొరేటర్లు చిరుమామిళ్ల లక్ష్మి నాగేశ్వరరావు,కూరాకుల వలరాజు ,బుడిగం శ్రీను,పసుమర్తి రామ్మోహన్, జ్యోతి రెడ్డి,రుద్రగాని శ్రీదేవి ఉపేందర్,ముక్కాల రాజేష్, దనాల శ్రీకాంత్ సిడబ్ల్యుసి చైర్మన్ భారతి రాణి,కొల్లు పద్మ,షకీనా శంసుద్దీన్,పల్లా రాజశేఖర్ మాజీ సర్పంచ్ హరిప్రసాద్,మెంటం రామారావు,చెరుకూరి ప్రదీప్ లక్ష్మణ్ నాయక్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నల్గొండ బొట్టుగూడ ప్రభుత్వ స్కూల్ కు "కోమటి రెడ్డి ప్రతీక్" పేరు

**సుమారు 8కోట్లతో నూతన స్కూల్ భవన నిర్మాణం చేసిన కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్**

**శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రైమరీ& హై స్కూల్ స్థానంలో కార్పోరేట్ కు దీటుగా అత్యాధునాతన సౌకర్యాలతో భవనాన్ని నిర్మించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**అన్ని సౌకర్యాలతో కూడిన పక్కా భవనంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తన ప్రథమ లక్ష్యమన్న మంత్రి**

**నల్లగొండ లో పేదల విద్య, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్న మంత్రి**

**రాబోవు మూడేళ్లలో దశల వారీగా నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు అధునాతన సౌకర్యాలతో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న మంత్రి**



హైదరాబాద్:నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ ప్రభుత్వ స్కూల్ కు "కోమటి రెడ్డి ప్రతీక్" ప్రభుత్వ పాఠశాల గా నామకరణం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రైమరీ&హై స్కూల్ స్థానంలో కార్పోరేట్ స్కూల్స్ కు దీటుగా అత్యాధునాతన సౌకర్యాలతో నూతన భవన నిర్మాణానికి పూనుకున్నారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి.

కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 8కోట్ల వ్యయంతో నూతన స్కూల్ భవన నిర్మాణం చేశారు.

ఈ పాఠశాలను తెలంగాణలో టాప్ మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి పేర్కొన్నారు. 1,2వ తరగతి నుండే పిల్లలు ప్రపంచంతో పోటీపడే విధంగా ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు వీలుగా కంప్యూటర్ విద్య,డిజిటల్ క్లాసులు,ఇంగ్లీష్,ఉర్దూ మీడియం బోధనకు బెస్ట్ టీచింగ్ ఫ్యాకల్టీని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నియమించనున్నట్లు తెలిపారు. కార్పోరేట్ కు దీటుగా మెరుగైన విద్య "కోమటి రెడ్డి ప్రతీక్ బొట్టుగూడ ప్రభుత్వ స్కూల్లో అందనుందని, స్కూల్లో అడ్మిషన్ కోసం కార్పోరేట్ స్కూల్స్ కంటే డిమాండ్ పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

అన్ని రకాల సకల సౌకర్యాలతో కూడిన పక్కా భవనంలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో బొట్టుగూడ స్కూల్ నిర్మించామని,రానున్న మూడేళ్లలో దశల వారీగా నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు అధునాతన సౌకర్యాలతో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. బొట్టుగూడ స్కూల్ తో అది ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఇప్పటికే నల్గొండలో సుమారు 10కోట్ల విలువ గల కోమటి రెడ్డి ప్రతీక్ జూనియర్ కళాశాల అధునాతన కాంప్లెక్స్ భవనం నిర్మించామని, తిప్పర్తి,కనగల్ జూనియర్ కళాశాలలను కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోడల్ కాలేజీలుగా మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. PHC ల అప్ గ్రేడ్ కు శ్రీకారం చుట్టినట్టు గుర్తు చేశారు.

బొట్టుగూడ ప్రభుత్వ స్కూలే కాకుండా పేదలకు నాణ్యమైన విద్యా,వైద్యం అందించడమే లక్ష్యంగా ఎక్కడా ఖర్చుకు వెనుకాడకుండా ప్రభుత్వ పాఠశాలలు,కాలేజీలు,ప్రభుత్వ ఆసుపత్రులు కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెరుగు పరుస్తున్నామని గుర్తు చేశారు. ఇటీవల నల్గొండ GGHలో హైదరాబాద్ టాప్ కార్పోరేట్ హాస్పిటల్స్ లో కూడా లేని అధునాతన లాప్రోస్కోపీ యూనిట్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని, గైనకాలజిస్ట్ విభాగాన్ని అభివృద్ధి తెలిపారు.

బొట్టుగూడ స్కూల్ కు తన కుమారుడు "కోమటి రెడ్డి ప్రతీక్" ప్రభుత్వ పాఠశాల గా నామకరణం చేయడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేస్తూ.. భావోద్వేగానికి లోనయ్యారు.

జీవో ఇచ్చిన ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డికి,అందుకు కృషి చేసిన అధికారులకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రానున్న ఒకటి,రెండు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభిస్తామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.

## సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్

## మహేష్ కుమార్ గౌడ్.. టిపిసిసి అధ్యక్షులు..



సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది
ఎల్లుండి సుప్రీం కోర్టులో కేసు విచారణకు రావచ్చు.. 40 పేజీలతో పిటిషన్ వేశాం
ప్రభుత్వం ఇచ్చిన జీవోను యథాతంగా అమలు చేయాలి.. అలోచన
తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది
ఓబిసి ల జీవితాలు బాగుపడాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలకు అడుగడుగునా బిజెపి, బి ఆర్ ఎస్ లు వ్యతిరేకిస్తున్నాయి.
వెనక్కి తగ్గకుండా తెలంగాణ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది
బీసీ రిజర్వేషన్ల జీవోపై పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ , జీవో నెంబర్ తొమ్మిదిపై స్టే విధిస్తూ, పాత విధానంలో ఎన్నికలకు వెళ్లాలని ఆదేశాలిచ్చింది
పాత రిజర్వేషన్ల పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరం
హైకోర్టు ఇచ్చిన స్టే ను, ఆర్డర్ ను చాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశాం
సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వి తో ప్రత్యేకంగా సమావేశం అయ్యాను
తెలంగాణ ప్రభుత్వం వేసిన ఎస్ఎల్పి గురువారం లిస్ట్ అవుతుందని ఆశిస్తున్నాం
సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం
రాష్ట్ర అసెంబ్లీలో రెండు చట్టాలు చేసినప్పుడు అన్ని పార్టీలు ఏకమై మద్దతు పలికాయి

ఢిల్లీలో సుప్రీంకోర్టు న్యాయవాది, ఎంపీ అభిషేక్ మను సింఘ్వి తో సమావేశం అయిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



# పాలిటిక్స్ లోకి షర్మిళ కుమారుడి ఎంట్రీ..

కడప, అక్టోబరు 14, ప్రతి రాజకీయ నాయకుడు తన వారసత్వాన్ని అందించే ప్రయత్నం చేస్తారు. ఎందుకంటే రాజకీయం అంటే గౌరవంతో కూడిన ఒక రకమైన వ్యాపారం కూడా. అయితే బడా నాయకుల వారసత్వం విషయంలో పెద్దపెద్ద కుటుంబాల మధ్య గొడవ జరగడం అనేది సర్వసాధారణం. అటువంటి పరిస్థితి వైయస్ రాజశేఖర్ రెడ్డికుటుంబానికి ఎదురైంది. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీతో విభేదించి సొంత పార్టీని ఏర్పాటు చేసుకున్నారు జగన్మోహన్ రెడ్డి. అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పదవిని కూడా అలంకరించారు. మరోవైపు కుమార్తె షర్మిల సైతం తెలంగాణలో తండ్రి పేరుతో పార్టీని ఏర్పాటు చేశారు. వర్కౌట్ కాకపోవడంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ పగ్గాలు తీసుకున్నారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డితో విభేదిస్తూ ముందుకు సాగుతున్నారు షర్మిల.మొన్న ఆ మధ్యన షర్మిల తన కుమారుడు రాజారెడ్డిని తన వెంట తీసుకొచ్చారు. దీంతో రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఉంటుందని ప్రచారం ప్రారంభం అయింది. దానిపై షర్మిల మాట్లాడుతూ కచ్చితంగా రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తారని తేల్చి చెప్పారు. వస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. అంతటితో ఆగకుండా రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు తన కుమారుడు అని ప్రకటించారు. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌంటర్ ఇవ్వడం ప్రారంభించారు. రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసుడు జగన్మోహన్ రెడ్డి అని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి జగన్మోహన్ రెడ్డికి అధికారం కట్టబెట్టిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. షర్మిల కుమారుడికి ఆ అవకాశం లేదని తేల్చి చెప్పారు. దీనిపై చాలా రోజులపాటు వాదనలు కొనసాగాయి. మీడియాలో డిబేట్ లు కూడా జరిగాయి.రాజశేఖర్ రెడ్డి వారసత్వం విషయంలో షర్మిల నుంచి తనకు సవాళ్లు ఎదురవుతాయని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. ఇప్పటికే పొలిటికల్ గా ఆమె చాలా డామేజ్ చేశారు. వారసత్వ రాజకీయాల విషయానికి వచ్చేసరికి షర్మిల కుమారుడు రాజారెడ్డి తెరపైకి వస్తే.. తన రాజకీయ వారసత్వం కనుమరుగవుతుందని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అందుకే తన కుమార్తెలను రాజకీయాల్లోకి తెస్తారని ప్రచారం ప్రారంభం అయింది. అయితే ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి ఆలోచనలు ఎలా ఉన్నాయో ఇంకా బయటపడలేదు. కానీ రాజకీయంగా తన వారసత్వం ఉండాలని ఆయన కోరుకుంటారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. పైగా కుమార్తెలను రాజకీయాల్లోకి తీసుకురావడం ఇది కొత్త కాదు. గతంలో చాలామంది నేతలు ఇలానే వచ్చారు.వచ్చే ఎన్నికల్లో కడప నుంచి అవినాష్ రెడ్డిని తప్పిస్తారని ప్రచారం ఉంది. ఆయనకు బదులు జగన్మోహన్ రెడ్డి కుమార్తెల్లో ఒకరిని పోటీ చేయిస్తారని సోషల్ మీడియాలో అయితే ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి కుమార్తెల గురించి సమాచారం ఇప్పుడు బయటకు వచ్చినా సందర్భాలు లేవు. ప్రస్తుతం ఆ ఇద్దరు పిల్లలు చదువు పూర్తి చేసుకుని లండన్ లోనే ఉంటున్నారు. అయితే రాజశేఖర్ రెడ్డి ఉన్నంతవరకు ఆ కుటుంబంలో మహిళలు రాజకీయాల్లోకి రావడం అరుదు. కేవలం రాజకీయ వేదికలపై కనిపించేవారు. కానీ రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో ఆ ఇంటి మహిళలు బయటకు వచ్చారు. రాజకీయాల్లో కనిపిస్తున్నారు. ఇప్పుడు వారసత్వ రాజకీయం పుణ్యమా అని జగన్మోహన్ రెడ్డి కుమార్తెల పేరు వినిపిస్తోంది. మరి అందులో ఎంత నిజం ఉందో తెలియాలి.

# 22 ఏ కిందకు ఎకరాల భూమి అమ్మకోలేరు..వాడుకోలేరు

ఏలూరు, అక్టోబరు 14,కొరందరికీ ఎకరాల కొద్దీ భూమి ఉంది. కానీ ఏదైనా అత్యవసం అయితేనో.. ఆడబిడ్డకో ఇవ్వలేరు.. వారసులకు పంచలేరు. చుట్టూ నీరున్నా.. తాగడానికి పనికి రాదు అన్న చందంగా ఉంది వారి పరిస్థితి. ఎకరాల కొద్దీ భూములున్నా అవన్నీ 22ఎ(నిషేధిత ఆస్తుల) జాబితాలో ఉండటంతో.. ఇటు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేక భూ యజమానులు నరకం చూస్తున్నారు. అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధుల భూములు చేతులు మారినా.. గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్‌లో పెట్టి అమ్మకాలు ఆపేసింది. సుమారు 15 వేల ఎకరాల భూములు ఇదే సమస్యను ఎదుర్కొంటున్నాయి.భూమి ఉంటే మనిషికి కొండంత భరోసా. ఎంత పెద్ద కష్టం వచ్చినా సరే.. తీర్చుకోవచ్చు అనే ధీమా ఉంటుంది. చిన్న చిన్న అక్కర్లకు అయితే భూమిని తాకట్టు పెట్టి రుణం పొందవచ్చు. పెద్ద సమస్య వస్తే.. భూమిని అమ్ముకుని కష్టం నుంచి బయపడవచ్చు. ఆడబిడ్డ పెళ్లికి కట్నంగా కూడా ఇవ్వొచ్చు. భూమి ఉంటే మనిషికి తల్లి దగ్గర ఉన్నంత భరోసా ఉంటుంది. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే రైతులది విచిత్రమైన పరిస్థితి. వారందరి పేరు మీద వేల ఎకరాల భూములున్నా.. వారికి అక్కరకు రాకుండా పోతున్నాయి. పోని వారసులకు పంచుదామా అంటే దానికి వీలు లేకుండా ఉంది. అసలేంటి సమస్య అంటే..పశ్చిమ గోదావరి జిల్లాలోని చాలా మంది రైతులు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. వారి పేరు మీద ఎకరాల కొద్దీ భూములున్నా.. ఇటు ఆర్థిక అవసరాలకు అమ్ముకోలేక.. అటు వారసులకు పంచలేని దుస్థితిలో ఉన్నారు. కారణం వారి భూములు 22ఎ జాబితాలో ఉండటం. అదేలా జరిగింది అంటే.. ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ ఈ జాబితా లోకి వస్తాయి. ఈ భూములను అమ్ము కోలేరు.. వారసులకు పంచలేరు. మండలంలో అత్యధి .కంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. గతంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు, స్వాతంత్ర్య సమరయోధులు, సైనికులకు కేటాయించిన భూములను కొందరు అమ్ముకున్నారు. ఈ భూములు పలుమార్లు చేతులు మారాయి. అయితే గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఈ భూములను ఫ్రీహోల్డ్‌లో పెట్టింది. వాటి అమ్మకాలు, కొనుగోళ్లను నిలిపివేసింది. ఈ భూములకు సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు, అడంగల్ పత్రాలు, పాస్‌పుస్తకాలు వంటివి ఉన్నా సరే.. పాలకుల నిర్ణయాల వల్ల సంవత్సరాల తరబడి ఇబ్బంది పడుతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అయినా తమ సమస్యను పరిష్కరిస్తుందని వారు ఆశించారు. కానీ రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఈక్రమంలో తాజాగా పెదవేగి మండలానికి చెందిన కొందరు.. కోర్టు అనుమతితో భూములను రిజిస్టర్ చేయించుకున్నారు. అయితే ఈ సమస్య ఎదుర్కొంటున్న అందరూ ఇలా కోర్టుకు వెళ్లడం సాధ్యం కాదు. కనుక ప్రభుత్వమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. పెదవేగి మండలంలోనే అత్యధికంగా 15 వేల ఎకరాల భూమి ఈ సమస్యను ఎదుర్కొంటుంది. ఈ భూముల సమస్యలను పరిష్కరించాలని బాధితులు పీజీఆర్ఎస్‌లోనూ విన్నవించుకున్నారు. అయినా ప్రయోజనం లేదని తెలుస్తోంది. ఈ భూములపై ప్రతి వారం కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్షలు జరుగుతున్నాయని అధికారులు తెలిపారు. సరైన పత్రాలు ఉన్న భూములను ఈ జాబితా నుంచి తొలగిస్తామని వెల్లడించారు. వాటి క్రయ, విక్రయాలకు అవకాశం కల్పిస్తున్నామని.. ఈ మేరకు తహసీల్దార్లకు ఆదేశాలు ఇచ్చామని వారు పేర్కొన్నారు

# ప్రధాని టూర్ కు అంతా రెడీ

కర్నూలు, అక్టోబరు 14, : ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటన నేపథ్యంలో, ఈ నెల 16న కర్నూలు జిల్లాలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. శ్రీశైలం దర్శనం అనంతరం, నన్నూరులో ఏర్పాటు చేసిన సభకు వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను కేటాయించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలను నిర్దేశిత మార్గాల్లో మళ్లించి, రద్దీ నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. భద్రతా ఏర్పాట్లు, క్రౌడ్ కంట్రోల్ పై అధికారులకు సూచనలు అందాయి.భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 16న ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఆయన పర్యటిస్తారు.. ముందుగా శ్రీశైలం మల్లన్నను దర్శించుకుని.. అనంతరం ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ క్రమంలో ఈ నెల 16న ఓర్వకల్లు మండల పరిధిలోని నన్నూరు దగ్గర ప్రధానమంత్రి సభ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో రద్దీ నియంత్రణలో భాగంగా వాహనాలను దారి మళ్లించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రధాని సహా ఈ కార్యక్రమానికి హాజరయ్యే వీఐపీల భద్రతా చర్యలకు అనుగుణంగా నిబంధనలు అమలు చేస్తున్నారు. కర్నూలులలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రధాని సభకు వచ్చే వాహనాలను మళ్లించనున్నారు.

1) ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం ఏరియాల నుండి వచ్చే వాహనాలను నాగాలాపురం దగ్గర ట్రాఫిక్ మళ్లిస్తారు. బస్తిపాడు, చిన్న టేకూరు , తడకన పల్లి మీదుగా నన్నూరు రాగమయూరి దగ్గర ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలకు చేరుకునే విధంగా ప్లాన్ చేశారు.

2) డోన్, ప్యాపిలి, తుగ్గలి, పత్తికొండ ఏరియాల నుండి వచ్చే వాహనాలు నేషనల్ హైవే కు వచ్చి తడకన పల్లి మీదుగా నన్నూరు రాగమయూరి దగ్గర ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలకు చేరుకునే విధంగా ప్లాన్ చేశారు.

3) కర్నూలు మీదుగా నుండి వచ్చే వాహనాలు నన్నూరు టోల్ గేట్ దాటి తర్వాత రాగమయూరి దగ్గర ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రదేశాలకు చేరుకునే విధంగా ప్లాన్ చేశారు.

4) నంద్యాల , ఆళ్ళగడ్డ, బనగానపల్లె ఏరియాల నుంచి వచ్చే వాహనాలు నంద్యాల రోడ్డు లో వచ్చి రాగమయూరి పార్కింగ్ దగ్గర ఏర్పాటు చేసిన ప్రదేశానికి చేరుకునే విధంగా ప్లాన్ చేశారు.ఆయా నియోజక వర్గాల నుంచి వచ్చే వాహనాలను ఏవిధంగా పార్కింగ్ ప్రదేశాలకు మళ్ళింపు చేయాలనే విషయాలపై చర్చించి పోలీసులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. నియోజక వర్గాల వారిగా కేటాయించిన పార్కింగ్ ఏరియాలలో వారి వాహనాలను పార్క్ చేసుకునే విధంగా చేయాలన్నారు. పార్కింగ్ ఏరియాలలో ఇండికేషన్ సైన్ బోర్డ్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అఫిషియల్స్‌కు నెంబర్ 2 పార్కింగ్ ఏరియాను కేటాయించామన్నారు.

ట్రాఫిక్ డైవర్షన్స్ గురించి, వీఐపీ కాన్వాయ్ రూట్, ఏయే నియోజక వర్గాల నుంచి ఎంత మంది ప్రజలు వస్తున్నారని, క్రౌడ్ కంట్రోల్ ఏవిధంగా చేయాలనే విషయాల గురించి బందోబస్తు వివరాల గురించి, జియోగ్రాఫికల్ మ్యాప్ ను చూపిస్తూ వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు.

ప్రతి సెక్టార్ ఇంఛార్జ్ పోలీసు ఉన్నతాధికారులకు, లైజనింగ్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. వీవీఐపీల పార్కింగ్, గ్యాలరీల దగ్గర అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతిఒకరూ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

## ప్రజలు బీఆర్ఎస్ ను నమ్మరు మంత్రి పొన్నం

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు గువ్వ గుయ్యుమనే తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. లక్షల కోట్ల అప్పు చేసి బీఆర్ఎస్ అడ్డగోలుగా మాట్లాడుతుంది. 10 ఏళ్ళ బీఆర్ఎస్ పాలన లో జూబ్లీహిల్స్ లో ఏమి అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడగొట్టారు... పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పారని అన్నారు.

ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు చేస్తారు. జూబ్లీహిల్స్ లో దొంగ ఓట్ల నమోదుకు బాధ్యత బీఆర్ఎస్, బీజేపీ లదే. 10 ఏళు ్ళ బీఆర్ఎస్ హాయంలో జూబ్లీహిల్స్ ప్రజలను ఎలా వేధించారో అందరికి తెలుసు. అక్రమ కేసులు పెట్టారు,ఇళ్ళు కులగొట్టారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెబుతారు. మాగంటి సునీత తో కన్నీరు పెట్టిస్తు... బీఆర్ఎస్ ఓట్లు దండుకోవాలని చూస్తుంది. ప్రజలు బీఆర్ఎస్ ను నమ్మరని అన్నారు.

# పిడిఎఫ్ బియ్యం గుర్తించేందుకు 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లు

విజయవాడ, అక్టోబరు 16, రాష్ట్రంలోని వేర్వేరు పోర్టుల ద్వారా పిడిఎఫ్ బియ్యం.. విదేశాలకు తరలిపోతోంది. పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో అనేక సందర్భాల్లో ఈ విషయం బయటపడింది. కేసులు కూడా పెట్టారు. కాకినాడ పోర్ట్ లో రేషన్ బియ్యం వ్యవహారంలో సిట్ ఎంక్వయిరీ కూడా నడుస్తోంది. ఇక విశాఖ పోర్టు నుంచి కూడా బియ్యం విదేశాలకు తరలిపోతుందనేది పౌరసరఫరాల శాఖ గట్టిగా నమ్ముతుంది. ఇటీవల తరలించేందుకు గోడౌన్లో సిద్ధంగా ఉంచిన బియ్యన్ని కూడా అధికారులు గుర్తించారు. ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ ను మరింత పటిష్టం చేశారు.నిఖీ చేస్తున్న సమయంలో ఆ బియ్యంపై అనుమానం వస్తే వాటిని ల్యాబ్ కు పంపి పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే వాటిపై ఒక నిర్ధారణకు రావాల్సి ఉంటుంది. ఆ రిపోర్టు వచ్చేలోగా ఈ రవాణా సంబంధిత సమస్యలు ఎదురవుతున్నాయి అనేది.. గతంలో అనేకమంది ఎగుమతిదారులు పౌరసరఫరాల మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అయితే.. వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం సంస్కరణలు తీసుకువచ్చింది.. బియ్యం పై అనుమానం వచ్చిన వెంటనే చెక్ చేసి అప్పటికప్పుడు నిర్ధారించుకునేలా ఓ సరికొత్త ప్రణాళికనూ సిద్ధం చేసింది ప్రభుత్వం. పౌరసరఫరాల శాఖ ప్రత్యేక మొబైల్ ర్యాపిడ్ కిట్లను రంగంలోకి దింపింది. 700 రాపిడ్ టెస్టింగ్ మొబైల్ కిట్లను సిద్ధం చేసింది. వాటిని పౌరసరఫరాల శాఖ అధికారులకు నుంచి ఎన్ఫోర్స్మెంట్ పటిష్టం చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్..పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నందని.. ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిట్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే.. ఈ ద్రావణాలు ఆ బియ్యంపై చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని.. బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని.. ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి.. సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు మంత్రి.ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని.. అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నామన్నారు. బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖ పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని.. 33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారుకాకినాడ పోర్టులో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు.. వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టుల నుండి అక్రమ రవాణా జరగకూడదని.. అందుకే చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబంధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే.. ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని.. కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగిందన్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు.పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యం లో ఒక కేజీ మల్టీ విటమిన్ మిక్స్, ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని.. అన్నారు పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్. వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దానిలో దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతారన్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు.

# ఆర్థిక రాజధానిగా వైజాగ్

విశాఖపట్టణం, అక్టోబరు 14,జకీయంగా కొందరికి అరుదైన అవకాశాలు వస్తుంటాయి. కానీ సద్వినియోగం చేసుకునేది కొందరే. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. కొందరికి అనూహ్యంగా మంత్రి పదవులు దక్కాయి. అటువంటి వారిలో మాజీమంత్రి గుడివాడ అమర్నాథ్ ఒకరు. కీలకమైన ఐటి, పరిశ్రమల శాఖను దక్కించుకున్నారు. తన సమర్థతను నిరూపించుకోగల గొప్ప అవకాశం లభించింది. కానీ పదవిలో ఉన్నప్పుడే కాదు.. దిగిపోయిన తరువాత కూడా ఆయన చేస్తున్న ప్రకటనలు దిగజారుడుగా ఉన్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే సోషల్ మీడియాలో ఆయన వినోదాన్ని పంచే నేతగా మిగిలిపోయారు. తన పదవీకాలంలో శాఖపరమైన ప్రగతి కంటే.. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ లను ఎద్దేవా చేసేందుకే అన్న రీతిలో వ్యవహరించారు.అయితే ప్రస్తుతం విద్యా శాఖ మంత్రిగా ఉన్నారు నారా లోకేష్. ఐటీ శాఖను కూడా నిర్వహిస్తున్నారు. పరిశ్రమల శాఖను టీజీ భరత్ చూస్తున్నారు. అయినా సరే లోకేష్ వ్యక్తిగతంగా చొరవ తీసుకొని ఢిల్లీ, ముంబై తదితర నగరాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిసి రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటీ కంపెనీలు తీసుకొస్తున్నారు. విశాఖను ఐటీ హబ్ గా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. నిన్ననే విశాఖలో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ లాండింగ్ స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అయితే లోకేష్ లో ఒక విజినరీ కనిపిస్తోంది. రాజకీయ విమర్శలను పక్కన పెడితే.. 16 నెలల కాలంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు విశాఖ జిల్లాకు వచ్చాయి. రాబోయే ఐదేళ్లలో మరిన్ని రాబోతున్నాయి. భారీ ఎత్తున ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. జనాభాతో పాటు వాహనాల రద్దీ కూడా పెరుగుతుంది. ఆ సమయంలో ఫ్లై ఓవర్లు నిర్మించడం కాదు.. ఇప్పుడే మొదలుపెట్టి పరిశ్రమలు, ఐటీ పరిశ్రమలు వచ్చే సమయానికి విశాఖలో మౌలిక వసతులు కల్పించాలన్నది లోకేష్ లక్ష్యంగా కనిపిస్తోంది. అందులో భాగంగా క్లీన్ సిటీని టార్గెట్ చేసింది విశాఖ నగర పాలక సంస్థ. తెలంగాణకు హైదరాబాద్ ఏ విధంగా గుండెకాయ వంటిదో.. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విశాఖ నగరం ఆర్థిక, పారిశ్రామిక, ఐటీ రాజధానిగా మార్చేందుకు లోకేష్ ఒక లక్ష్యంతో పని చేస్తున్నారు. ఆయన చేస్తున్న కృషి మాత్రం ఇప్పుడు వర్క్ అవుట్ అయ్యేలా ఉంది. తనకు వచ్చిన అవకాశాన్ని ఆయన సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

విశాఖకు కాగ్నిజెంట్...

గ్లోబల్ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈఓ ఎస్. రవి కుమార్ నవంబర్‌లో విశాఖపట్నం పర్యటించనున్నారు. తమ కొత్త క్యాంపస్‌ను ఆయన ఫైనల్ చేసే అవకాశం ఉంది. డెలవప్‌మెంట్ సెంటర్ ను డిసెంబర్‌లో ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీ హబ్‌గా విశాఖపట్నంను బలోపేతం చేసేందుకు ఈ చర్య భాగంగా, కంపెనీ రూ.1,583 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా 8,000 ఉద్యోగాలు లభిస్తాయి. కాగ్నిజెంట్, భారతదేశంలో 3.36 లక్షల మంది ఉద్యోగులతో ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ సర్వీసెస్ కంపెనీలలో ఒకటి. ఈ కొత్త క్యాంపస్ కపులుప్పాడ ఐ హిల్స్‌లో 22 ఎకరాల్లో డెవలప్ అవుతుంది. మూడు దశల్లో నిర్మాణం పూర్తి చేసి, 2029 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుంది. మొదటి దశలో 800 మంది సిబ్బందిని తాత్కాలిక ఫెసిలిటీలో ఏర్పాటు చేసి, 2026 ప్రారంభంలో ఆపరేషన్స్ మొదలుపెట్టనున్నారు. అయితే, డెవలప్‌మెంట్ సెంటర్‌ను ముందుగా డిసెంబర్‌లో ప్రారంభించడం ద్వారా, స్థానిక టాలెంట్‌ను త్వరగా ఉపయోగించుకోవాలని కంపెనీ ప్రణాళిక సిద్ధం చేసుకుంది. విశాఖపట్నంలో ఈ క్యాంపస్ మా భారతీయ విస్తరణలో ముఖ్యమైన మైలురాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మా కృతజ్ఞతలు. ఈ నగరం అందుబాటులో ఉన్న టాలెంట్, బలమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో విశాఖమా వ్యూహానికి సరిపోతుంది,” అని సీఈఓ రవి కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాజెక్టు ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, క్లౌడ్ సర్వీసెస్‌పై దృష్టి పెట్టి, గ్లోబల్ క్లయింట్లకు సేవలు అందజేయనుంది. విశాఖపట్నం ఐ సెక్టర్ కు మంచి రోజులు వచ్చాయి. గూగుల్ , టీసీఎస్ వంటి కంపెనీలు డేటా సెంటర్ లు ఏర్పాటు చేస్తున్నాయి. సిఫీకి శంకుస్థాపన జరుగుతోంది. కాగ్నిజెంట్ విస్తరణతో పాటు, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి టైర్-1 నగరాల నుంచి టైర్-2లకు మొబిలిటీ పెరిగి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని నిపుణులు అంచనా. “ఈ పెట్టుబడి ప్రాంతీయ వృద్ధిని ఇంధనపోస్తుంది. విజయవాడ, తిరుపతిలో 22 లక్ష చదరపు అడుగుల కో-వర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉన్నాయి,” అని మంత్రి లోకేష్ ఇంతకు ముందే ప్రకటించారు. కాగ్నిజెంట్ ఫొర్చూన్-100లో భాగం. రవి కుమార్ 2023 జనవరి నుంచి సీఈఓగా బాధ్యతలు చూస్తున్నారు. ఈ పర్యటనతో ఆంధ్రప్రదేశ్ ఐ రంగం మరింత ఊపందుకుంటుందని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# నేడు ప్రపంచ విద్యార్థుల దినోత్సవం

ప్రపంచ విద్యార్థుల దినోత్సవం ప్రతి సంవత్సరం అబ్దుల్ కలాం జయంతి రోజైన అక్టోబర్ 15న నిర్వహిస్తారు. 2015లో ఐక్యరాజ్య సమితి అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా ప్రకటించింది.భారతదేశపు క్షిపణి శాస్త్రవేత్త, 11వ భారత రాష్ట్రపతి అయిన ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ 2015, జులై 27న మరణించాడు. ఆ సందర్భంగా ఐక్యరాజ్యసమితి అబ్దుల్ కలామ్ కు ఘన నివాళి అర్పించింది. అత్యున్నత రాష్ట్రపతి పదవిలో ఉన్నప్పుడు కలాం విద్యార్థుల్లో విజ్ఞానాన్ని నింపడానికి ప్రయత్నం చేశాడనీ, భారత రాష్ట్రపతిగా ప్రపంచ శాంతి కోసం పరితపించారని ఐక్యరాజ్యసమితి కొనియాడుతూ అబ్దుల్ కలాం జయంతి రోజైన అక్టోబర్ 15ను ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా నిర్ణయించింది.

# 2061 నాటి ఒత్తిడికి తగ్గట్టుగా రెడీ అవుతున్న బెజవాడ రైల్వేస్టేషన్

విజయవాడ, అక్టోబరు 14, విజయవాడ రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టనుంది. ఇక మీదట ఈ స్టేషన్‌లో విమానాశ్రయం తరహా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. రానున్న 30 ఏళ్ల ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ని అభివృద్ధి చేయబోతున్నారు. నీతి ఆయోగ్ ఈ రైల్వే స్టేషన్ ఆధునికీకరణకు ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో చేపట్టే ఈ ప్రాజెక్టుతో స్టేషన్ రూపురేఖలే మారిపోనున్నాయి. స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెరగడమే కాక.. లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించబోతున్నారు. భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధానమైన రైల్వే స్టేషన్ల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోంది. దీనిలో భాగంగా విజయవాడ రైల్వే స్టేషన్ రూపు రేఖలు మార్చేందుకు సిద్ధమయ్యింది. వందల కోట్లరూపాయల నిధులు వెచ్చించి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. రానున్న 30 ఏళ్ల పాటు ప్రయాణికులు అవసరాలు తీర్చేలా స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. పీపీపీ విధానంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈక్రమంలో రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్య పెంచనున్నారు. ఆ వివరాలు..కేంద్రం ప్రభుత్వం చొరవతో.. విజయవాడ రైల్వేస్టేషన్‌ను విమానాశ్రయానికి ధీటుగా అభివృద్ధి చేయనున్నారు. వచ్చే 30 ఏళ్లలో ప్రయాణికుల అవసరాలకు తగ్గట్టుగా స్టేషన్‌ను ఆధునికీకరించనున్నారు. ఈ అభివృద్ధి పనులకు తాజాగా నీతి ఆయోగ్ ఆమోదం తెలిపింది. ప్రైవేట్ పబ్లిక్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఈమేరకు రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ పనుల టెండర్లకు సంబంధించి తాజాగా నోటిఫికేషన్ జారీ చేసింది. డిసెంబర్ 31 లోపు టెండర్లు దాఖలు చేయాలని తెలిపింది.ప్రస్తుతం విజయవాడ రైల్వే స్టేషన్‌లో రోజుకు లక్ష నుంచి 2 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే మరో 30 ఏళ్లలో అనగా 2061 నాటికి ప్రయాణికుల సంఖ్య 4-5 లక్షలకు చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగా స్టేషన్‌ను తీర్చిదిద్దనున్నారు.ప్రస్తుతం రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం వైపు మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. త్వరలోనే పశ్చిమ వైపు కూడా రైల్వే స్టేషన్‌ను విస్తరించనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా వన్‌టౌన్ వైపు 2, 3 అదనపు ప్లాట్‌ఫారాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. దీంతో పాటు.. ప్రస్తుతం ఆర్‌ఈ కాలనీలో ఉన్న రైల్వే క్వార్టర్స్‌ను తొలగించి.. ఆ స్థలాన్ని కూడా అభివృద్ధికి వాడుకోనున్నారు. విజయవాడ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనుల్లో భాగంగా.. ఇక్కడ విమానాశ్రయంతో సమానమైన సౌకర్యాలు కల్పించనున్నారు.

విజయవాడ స్టేషన్ 84 వేల చదరపు మీటర్లలో ఉంటుంది. ఆధునీకికరణలో భాగంగా రైల్లే స్టేషన్లో కొత్తగా 2, 3 ప్లాట్‌పారాలు రానున్నాయి. లిఫ్టుల సంఖ్య 20కి పెరగనుండగా.. ఎస్కలెటర్ల సంఖ్య 15కు పెరగనుంది. 3 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్నారు. ఇందుకు గాను సుమారు రూ.661.11 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు.ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే ఈ ఆధునికీకరణ ముఖ్య ఉద్దేశ్యం అంటున్నారు అధితకారులు. స్టేషన్‌ను మరింత విశాలంగా, ఆధునికంగా మార్చడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచాలని రైల్వే అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మార్పులతో విజయవాడ రైల్వేస్టేషన్ ఒక ప్రధాన రవాణా కేంద్రంగా రూపుదిద్దుకోనుంది.

# బాలయ్యకు మంత్రి పదవి...?

అనంతపురం, అక్టోబరు 14, తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు, లోకేష్ తర్వాత ఎవరూ అంటే.. తప్పకుండా బాలకృష్ణ అని సమాధానం వస్తుంది. ప్రస్తుతం నందమూరి కుటుంబం నుంచి రాజకీయంగా యాక్టివ్ గా ఉన్నది ఆయనే. ఒక విధంగా చెప్పాలంటే పదవులు ఆశించకుండా పార్టీలో ఉంటూ వస్తున్నారు బాలయ్య. నందమూరి కుటుంబాన్ని జనాలు గుర్తించుకునే విధంగా ఉండడం కోసమే ఆయన ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వరుసగా హిందూపురం నుంచి మూడుసార్లు గెలిచారు. 2019 జగన్ ప్రభంజనంలో సైతం గట్టిగానే నిలబడ్డారు బాలకృష్ణ. అందుకే 2024 ఎన్నికల్లో గెలిచేసరికి ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని భావించారు. కానీ ఒకవైపు సీఎం గా చంద్రబాబు ఉండగా.. లోకేష్ మంత్రిగా ఉన్నారు. సమీకరణల దృష్ట్యా బాలకృష్ణకు చాన్స్ లేదు. అలాగని తనకు మంత్రి పదవి కావాలని బాలకృష్ణ ఎన్నడూ కోరలేదు. కనీసం ఒక్క పని కోసం గురించి కానీ.. పదవి కోసం కానీ పట్టుబట్టే గుణం కాదు నందమూరి బాలకృష్ణ ది. అయితే ఇటీవల జరిగిన పరిణామాల క్రమంలో నందమూరి బాలకృష్ణ మంత్రిగా చూడాలనుకుంటున్నారు అభిమానులు. అందుకే తమ మనసులో ఉన్న మాటను బయట పెడుతున్నారు. తాజాగా హిందూపురంలో సైతం అభిమానులు ఇదే డిమాండ్ చేశారు. కానీ బాలకృష్ణ మాత్రం సున్నితంగా స్పందించారు.2014లో ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేశారు నందమూరి బాలకృష్ణ. అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. ఆ నియోజకవర్గంలో నందమూరి తారక రామారావు, అటు తరువాత నందమూరి హరికృష్ణ ప్రాతినిధ్యం వహించిన పరిస్థితి ఉంది. అక్కడ నందమూరి కుటుంబానికి ప్రత్యేక అభిమానులు ఉన్నారు. అందుకే బాలకృష్ణ ఆ నియోజకవర్గాన్ని ఎంచుకున్నారు. 2014లో నందమూరి బాలకృష్ణ గెలవడం.. టిడిపి అధికారంలోకి రావడంతో తప్పకుండా మంత్రి పదవి లభిస్తుందని అంచనా వేశారు. కానీ తనకు రాజకీయాల కంటే సినిమాలే మొదటి ప్రయారిటీ అన్నట్టు బాలకృష్ణ వ్యవహరించారు. పైగా నారా లోకేష్ అప్పుడే మంత్రి అయ్యారు. ఒకే కుటుంబంలో మూడు పదవులు సరికాదని భావించి బాలకృష్ణ కూడా మంత్రి పదవి కోసం డిమాండ్ చేయలేదు. ఒక విధంగా చెప్పాలంటే లోకేష్ రాజకీయ ఎదుగుదల కోసమే బాలకృష్ణ వెనక్కి తగ్గారన్న టాక్ అప్పట్లో ఉండేది. ఇప్పుడు కూడా బాలకృష్ణ పార్టీ కోసం ఉన్నారే తప్ప పదవుల కోసం కాదన్నట్టు ఉంటారు.సినీ పరిశ్రమలో మెగా కుటుంబం వర్సెస్ నందమూరి కుటుంబం అన్నట్టు ఉండేది. అభిమానుల మధ్య వైరుధ్యం ఉండేది. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో పవన్ నేతృత్వంలోని జనసేన కీలకపాత్ర పోషించింది. పవన్ టిడిపి తో కలిసి పని చేశారు. కష్టకాలంలో కూడా చంద్రబాబు కుటుంబానికి అండగా నిలిచారు. టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారు. అయితే పవన్ కళ్యాణ్ కంటే చిత్ర పరిశ్రమలో బాలకృష్ణ సీనియర్. రాజకీయంగా కూడా ఒకరకంగా సీనియర్. అయితే అదే సమయంలో పవన్ పట్ల గౌరవభావంతో ఉన్నారు బాలకృష్ణ. కానీ బాలకృష్ణ అభిమానులు మాత్రం ఆయనను మంత్రి పదవిలో చూడాలనుకుంటున్నారు. ఒక అడుగు ముందుకేసి పవన్ కళ్యాణ్ కు మంత్రి ఇచ్చారు.. తమ అభిమాన నాయకుడికి ఎందుకు ఇవ్వరన్న ప్రశ్న కూడా వినిపించింది. కానీ పదవి కోసం ఎన్నడు బాలకృష్ణ రియాక్ట్ కాలేదు. పార్టీ కోసం ఆయన పని చేస్తూ వచ్చారు. సింహభాగం సినిమాలకు కేటాయిస్తూ.. హిందూపురం శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు.తాజాగా తన సొంత నియోజకవర్గం హిందూపురంలో పర్యటించారు నందమూరి బాలకృష్ణ. సోమవారం ఉదయం బాలయ్య స్థానికులతో ముచ్చటించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఓ పాఠశాలలో విద్యార్థులను కలిసేందుకు బాలయ్య కారులో వెళ్తుండగా కొంతమంది అభిమానులు రోడ్డుకు అడ్డంగా నిల్చున్నారు. బాలయ్యను మంత్రిగా చూడాలని ఉందంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. వారిని చూసి కారు దిగిన బాలయ్య ఏది మాట్లాడకుండా నవ్వుతూ సముదాయించే ప్రయత్నం చేయబోయారు. దేనికైనా సమయం వస్తుందని కార్యకర్తలకు నచ్చజెప్పి అందరికీ. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# నకిలీ మద్యం కేసులో జోగి పేరు

విజయవాడ, అక్టోబరు 14,ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తంబళ్లపల్లి నియోజకవర్గం లో నకిలీ మద్యం వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో ఏపీ ప్రభుత్వం ఒక్కసారిగా అప్రమత్తమైంది. దీని వెనుక ఉన్న వ్యక్తులను అరెస్టు చేసింది. నకిలీ మద్యం తయారు చేస్తున్న వ్యక్తులు రాజకీయంగా పలుకుబడి ఉన్నవారు కావడంతో ఏమాత్రం వెనకడుగు వేయకుండా కూటమి ప్రభుత్వం ఆ చర్యలు తీసుకోవడం మొదలుపెట్టింది. ఈ వ్యవహారంలో ఏ -1 గా జనార్దన్ రావు అనే వ్యక్తి ఉన్నాడు. ఇతడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. విచారణలో భాగంగా అతడు సంచలన విషయాలను బయటపెట్టాడు.

నకిలీ మద్యం కేసులో జనార్దన్ సంచలన వీడియో

ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడేస్తానని జోగి రమేష్ చెప్పారు

జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీ


ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడానికే కుట్ర చేశారు

కూటమి ప్రభుత్వం రాగానే నిఘా పెరగడంతో నకిలీ మద్యం వ్యాపారం ఆపేశాం

ఈ ఏడాది ఏప్రిల్ లో?

నకిలీ మద్యం వ్యవహారం బయటపడిన తర్వాత వైసిపి కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. నకిలీ మద్యం మొత్తం కూటమి ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులు చేస్తున్నారని.. ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్నారని మండిపడింది. అంతేకాదు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తన సొంత మీడియాలో రకరకాల కథనాలను వండి వార్చింది. అయితే అసలు విషయాలను మాత్రం వైసిపి బయట పెట్టలేకపోయింది. అయితే ఇప్పుడు జనార్దన్ రావు విచారణలో సంచలన విషయాలను వెల్లడించడంతో వైసిపికి తల ఎత్తుకోలేని పరిస్థితి ఏర్పడింది. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు నకిలీ మద్యం మాత్రమే కాకుండా మద్యం కుంభకోణం కూడా జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నకిలీ మద్యం వ్యవహారాలపై ఉక్కు పాదం అవ్వడంతో అప్పటి భాగోతాలు మొత్తం ఇప్పుడు వెలుగులోకి వస్తున్నాయి. ఇదే విషయాన్ని జనార్దన్ రావు కూడా అంగీకరించారు..వైసిపి అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ఎమ్మెల్యే, మంత్రి జోగి రమేష్ ఆధ్వర్యంలో నకిలీ మద్యం తయారుచేసినట్టు జనార్దన్ రావు అంగీకరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిఘా పెంచడంతో నకిలీ మద్యం వ్యాపారాన్ని నిలిపివేసినట్టు జనార్దన్ రావు పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జనార్దన్ రావుకు జోగి రమేష్ ఫోన్ చేశారు. నకిలీ మద్యం తయారు చేయాలని పేర్కొన్నారు. టిడిపి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి మళ్లీ నకిలీ మద్యం తయారు చేయాలని జోగి రమేష్ జనార్దన్ రావును ఆదేశించారు. మొదట్లో ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేయాలని అనుకున్నారు. రమేష్ ఆదేశాలు వేరే విధంగా ఉండడంతో తంబళ్లపల్లిలో తయారి కేంద్రాన్ని మొదలుపెట్టారు. ఆ ప్రాంతంలో మద్యం దుకాణాలను జనార్దన్ రావు తీసుకున్నారు. పైగా తంబళ్లపల్లి ప్రాంతం ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఉండడంతో.. ప్రభుత్వంపై బురద చల్లడానికి అవకాశం ఉంటుందని జోగి రమేష్ ఆ విధంగా స్కెచ్ వేశారు. దానిని జనార్దన్ రావు అమలు చేశారు. ఇతర వ్యక్తుల పేరు మీద గదులను అద్దెకి తీసుకొని.. మద్యం తయారీకి కావలసిన యంత్రాలను మొత్తం తీసుకొచ్చారు.. ఇక ఆ తర్వాత తయారీ మొదలుపెట్టారు. ప్రభుత్వం మీద బురదజల్లే ప్రయత్నాన్ని ప్రారంభించారు.. అంతేకాదు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జనార్దన్ రావు అండగా ఉంటారని జోగి రమేష్ మాట కూడా ఇచ్చారు.. దీంతో జనార్దన్ రావు నకిలీ మద్యాన్ని జోరుగా తయారు చేయించడం మొదలుపెట్టారు.నకిలీ మద్యం తయారవుతున్న క్రమంలోనే జనార్దన్ రావు ను ఉన్నట్టుండి ఆఫ్రికా పంపించారు. ఆఫ్రికాలో జనార్దన్ రావుకు ఒక స్నేహితుడు ఉన్నారు. ఎప్పుడైతే జనార్దన్ రావు ఆఫ్రికా వెళ్లారో.. అప్పుడే జోగి రమేష్ తన అనుచరుల ద్వారా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కు లీకులు ఇచ్చారు. అధికారుల ద్వారా దాడులు చేయించారు. ఆ తర్వాత ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు. మరోవైపు ఈ వ్యవహారంలో టిడిపి నేతలు ఉండడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే వారిని సస్పెండ్ చేశారు. ఇది జోగి రమేష్ ఊహించలేదు. దీంతో మళ్ళీ జనార్దన్ రావుకి ఫోన్ చేసి ప్రణాళిక అనుకున్న స్థాయిలో విజయవంతం కాలేదని.. ఈసారి ఇబ్రహీంపట్నంలో కూడా దాడి చేయిద్దాం.. సరుకు తీసుకొచ్చి పెట్టని జనార్దన్ రావు జోగి రమేష్ ఆదేశించారు. ఇబ్రహీంపట్నంలోని గోదాంలో ముందు రోజే అన్ని సరుకులు తీసుకొచ్చి పెట్టమని జోగి రమేష్ జనార్దన్ రావును ఆదేశించారు. జోగి రమేష్ చెప్పినట్టే జనార్దన్ రావు లీక్ ఇచ్చి రైడ్ చేయించాడు. దీనికి తోడు వైసిపి అనుకూల మీడియా సాక్షిని కూడా ముందుగానే అక్కడ ఉంచారు. ఈసారి జోగి రమేష్ ప్లాన్ వర్కౌట్ అయింది. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చింది.ఇదే సమయంలో జోగి రమేష్ జనార్దన్ రావు కి ఫోన్ చేసి నువ్వు రావాల్సిన అవసరం లేదని చెప్పేశాడు. బెయిల్ కూడా ఇప్పిస్తానని చెప్పాడు. కానీ చివరికి జోగి రమేష్ జనార్దన్ రావుకు హ్యాండ్ ఇచ్చాడు. అంతేకాదు జనార్దన్ రావు తమ్ముడిని కూడా ఈ కేసులో ఇరికించాడు. జనార్దన్ రావు స్నేహితుడు జయచంద్ర రెడ్డి ఆఫ్రికాలో వ్యాపారాలు చేసుకుంటూ ఉంటాడు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేయాలని అతడు అనుకుంటున్నాడు. అయితే అతడికి వచ్చే ఎన్నికల్లో సీటు ఇచ్చేది లేదని.. ఆస్థానంలో నీకు సీటు ఇస్తామని జోగి రమేష్ జనార్దన్ రావుకు హామీ కూడా ఇచ్చాడు. అయితే ఈ వ్యవహారంలో జయచంద్ర రెడ్డి పేరును వైసిపి తెగ ప్రచారం చేస్తున్నప్పటికీ.. ఇందులో అతని పాత్ర లేదని జనార్ధన స్పష్టం చేశాడు.. జోగి రమేష్ నమ్మించి మోసం చేసిన నేపథ్యంలోనే జనార్దన్ రావు బయటకు వచ్చి ఈ విషయాలు మొత్తం వెల్లడించాడు. దీంతో వైసిపి కుట్ర బయటపడింది.

# భారతదేశ మిస్సైల్ మ్యాన్ మన అబ్దుల్ కలాం -నేడు ఆయన జయంతి




భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఈయన పూర్తి పేరు.. డాక్టర్ అవుల్ ఫకీర్ జైనుల్లాబ్దీన్ అబ్దుల్ కలామ్. ఈయన 1931, అక్టోబర్ 15వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు అషియమ్మ జైనుల్లాబ్దీన్, జైనుల్లాబ్దీన్ మరకయార్. ఓ మధ్యతరగతి ముస్లిం కుటుంబంలో పుట్టిన ఆయన 1958లో మద్రాస్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ ఎం) నుంచి ఏరోనాటికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ పుచ్చుకున్నారు. పట్టభద్రుడైన తర్వాత ఆయన భారతదేశపు రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఒ)లో ఒక విఫలమైన హోవర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు మీద పనిచేయడానికి చేరారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరారు. అక్కడ ఆయన ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారతదేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (ఎస్-ఎల్ వి-ఎఎఎ)ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హోదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్-ఎఎ అణుపరీక్షలు విజయవంతంగా పూర్తి చేయడంజరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్రరాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఈయనకు భారతదేశ అత్యున్నత పురస్కారాలైన పద్మ భూషణ్ (1981), పద్మ విభూషణ్ (1990), భారతరత్న (1997)లు వరించాయి. అలాగే, దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో కనీసం 30వరకు యూనివర్శిటీలు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగుపెట్టారు. ఈయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాంపై వామపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా 87-ఏళ్ళ లక్ష్మీ సెహగల్ పోటీ చేశారు. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మద్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. ఖచ్చితమైన వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తారు. "ప్రజలు.. తమ భార్యాపిల్లలకు తమ పిల్లల పిల్లలకూ ఆస్తులు సంపాదించి పెట్టడం కోసమే అవినీతిపరులౌతారు" అంటూ ఆయన బ్రహ్మచర్యాన్ని స్వీకరించారు. ఇస్లాం ప్రకారమైతే ప్రతి ముస్లిమూ పెళ్ళి చేసుకోవాలి. కానీ, కలాం ఖురాన్‌తో పాటు, భగవద్గీతను కూడా చదువుతారు. మతఘర్షణలను నిరసించే శాంతికాముకుడిగా పేరుగడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు. రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం జూలై 27, 2015 సోమవారం సాయంత్రం హఠాన్మరణానికి గురయ్యారు. షిల్లాంగ్‌లోని ఐఐఎంలో సోమవారం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం హఠాత్తుగా ప్రసంగం మధ్యలో కుప్పకూలిపోయారు. గుండెపోటుతో కుప్పకూలిన అబ్దుల్ కలాంను స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో ఉంచి చికిత్స అందించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత 45 నిమిషాల వ్యవధిలోనే కలాం కన్నుమూశారు. అప్పటికి ఆయన వయస్సు 84 సంవత్సరాలు.

# ముంచుకొస్తున్న మరో మహమ్మారి

టోక్యో, అక్టోబరు 14, (న్యూస్ పల్స్) కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంక్షోభం పొంచి ఉంది. జపాన్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారిని ప్రకటించింది. వాస్తవానికి ఆ దేశంలో ఫ్లూ కేసుల సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది. అందువల్ల ఈ వ్యాధిని ఎదుర్కోవడానికి మొదటి నుండి చర్యలు ప్రకటించారు. జపాన్‌లో 4,000 మందికి పైగా ఆసుపత్రి పాలయ్యారు. చాలా చోట్ల పాఠశాలలు మూసివేశారు. జపాన్‌లో ఫ్లూ రోగులు కొత్త కాదు, కానీ ఈ సంవత్సరం వారు పెరిగే సీజన్ కంటే చాలా ముందుగానే సమస్య తలెత్తింది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వ్యాప్తి సాధారణం కంటే ఐదు వారాల ముందుగానే వచ్చింది, ఇది ఆసియా అంతటా వైరస్ వ్యాప్తి నమూనాలో మార్పును సూచిస్తుంది.ముందు జాగ్రత్త చర్యగా వీలైనంత త్వరగా టీకాలు వేయించుకోవాలని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ పౌరులను కోరింది. ఈ కేసుల ప్రారంభ పెరుగుదల ఆసుపత్రి వ్యవస్థలపై ఒత్తిడిని కలిగిస్తుందని వైద్యులు హెచ్చరించారు. దీనిని కాలానుగుణ ఫ్లూ వ్యాప్తి అని పిలుస్తున్నప్పటికీ, దాని తీవ్రత, సమయం భారతదేశంతో సహా ఇతర దేశాలకు హెచ్చరిక గంటలు లేవనెత్తాయి. ఎందుకంటే శీతాకాలం సమీపిస్తోంది, శ్వాసకోశ సమస్యలు పెరుగుతున్నాయి.అధికారుల ప్రకారం జపాన్‌లోని 47 ప్రిఫెక్చర్లలో 28 చోట్ల కేసుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా టోక్యో, ఒకినావా, కగోషిమాలో మరిన్ని కేసులు కనుగొన్నారు. అక్కడ 130కి పైగా పాఠశాలలు, పిల్లల సంరక్షణ కేంద్రాలు తాత్కాలికంగా మూసివేశారు. వైద్యుల ప్రకారం ఈ సంవత్సరం వ్యాప్తి అనేక కారణాల వల్ల మరింత తీవ్రంగా మారింది. ఇందులో ఫ్లూ వైరస్ విభిన్న జాతి కూడా ఉంది, ఇది మునుపటి కంటే శక్తివంతమైనదని చెబుతారు. అలాగే కోవిడ్-19 మహమ్మారి సమయంలో సంవత్సరాల తరబడి తక్కువ సంపర్కం కారణంగా రోగనిరోధక శక్తిలో హెచ్చుతగ్గులు కూడా కేసుల సంఖ్య పెరగడానికి ఒక కారణం. అదనంగా క్రమరహిత వాతావరణం కూడా వైరస్ వ్యాప్తిని పెంచుతోంది. వైద్యులు కూడా దీనికి కారణం ఫ్లూకు వ్యతిరేకంగా టీకాలు వేయడం తగ్గడమేనని ఆపాదించారు. మహమ్మారి తర్వాత చాలా మంది నిర్లక్ష్యంగా మారారు, వార్షిక ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవడానికి సమయం తీసుకోరు, దీనివల్ల వైరస్ వేగంగా వ్యాప్తి చెందుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ప్రస్తుతానికి ఇది జరిగే అవకాశం లేదు. ఎందుకంటే ఇది సీజనల్ ఇన్ఫ్లుఎంజా మహమ్మారి ఇది ప్రధానంగా ఊ3ఔ2 అనే జాతి వల్ల వస్తుంది, దీనిని అధ్యయనం చేశారు. అలాగే శాస్త్రవేత్తలు ఇది కచ్చితంగా ఒక హెచ్చరిక అని అంటున్నారు. అందువల్ల నిరంతర పర్యవేక్షణ, టీకాలు వేయడం చాలా అవసరం. వృద్ధులు, పిల్లలు, ఇప్పటికే అనారోగ్యంతో ఉన్న వ్యక్తులు టీకాలు వేయించుకోవాలని వైద్యులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు.

# సేఫ్ రైడ్ ఛాలెంజ్...

హైదరాబాద్, అక్టోబరు 14, తెలంగాణ ఆర్టీసీ ఎండీగా నాలుగేళ్లు సేవలందించిన వీసీ సజ్జనార్ ఇటీవల హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. వచ్చిరాగానే పోలిసింగ్ విధానంలో ఆయన తన మార్క్‌ను చూపిస్తున్నారు. ప్రజల్లో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగానే వాహనదారుల్లో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించే లక్ష్యంతో సేఫ్‌రైడ్ ఛాలెంజ్ అనే సరికొత్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులు ప్రయాణం స్టార్ట్ చేసే ముందు హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ కట్టుకోవడం వంటి భద్రతా చర్యలను పాటిస్తూ ఒక చిన్న వీడియో లేదా ఫోటో తీసి, తన ముగ్గురు స్నేహితులను లేదా కుటుంబ సభ్యులను ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని చెప్పుకొచ్చారు.ఇలా చేయడం ద్వారా అతిగా సోషల్ మీడియా ఉపయోగించే యువతలో మార్పు తీసుకురావచ్చని.. వారికి రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన తేవొచ్చని తెలిపారు. సేఫ్టీ ఎప్పుడూ ఫ్యాషన్ అవుట్ కాదు..మీ ప్రతి ప్రయాణం మిమ్మల్ని, మీకు ఇష్టమైన వారిని రక్షించుకునే నిర్ణయంతో మొదలవుతుంది ఆయన రాసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో వాహనాలు నడిపే ప్రతి ఒక్క పౌరుడు పాల్గొనాలని మనం అందరం కలిసి సేఫ్టీని 2025లో కూలెస్ట్ ట్రెండ్‌గా మార్చుదాం అని ఆయన పిలుపునిచ్చారు.

# ఎన్నికలు జరిగితే... ఎవ్వరికి ఛాన్స్...

హైదరాబాద్, అక్టోబరు 14, తెలంగాణలో కాంగ్రెస్ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చి 22 నెలలు అయింది. అయితే గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే.. కాంగ్రెస్ పాలనలో కొత్తదనం కనిపించడం లేదు. హామీలు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయి. పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి కూడా అధికార కాంగ్రెస్ భయపడుతుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి తరుణంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ చూస్తోంది. గెలిచి కాంగ్రెస్‌పై వ్యతిరేకత లేదని నిరూపించుకోవాలని అధికార పార్టీ ప్రయత్నిస్తోంది. తమ ఖాతాలో వేసుకోవాలని కమలనాథులు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ, ముఖ్యంగా జూబ్లీహిల్స్ ప్రజల నాడి భిన్నందగా ఉంది,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయన్న ప్రచారం నేపథ్యంలో రాష్ట్ర రాజకీయ పరిణామాలు మళ్లీ వేడెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రజాభిప్రాయం ప్రకారం తెలంగాణలో ఇప్పుడే ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ సుమారు 85 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ అంచనాలు ముఖ్యంగా పట్టణాల్లోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ కనిపిస్తున్న మూడ్‌ను ప్రతిబింబిస్తున్నాయి.జూబ్లీహిల్స్ వంటి ప్రాధాన్య ప్రాంతాల్లోని ఓటర్లు స్పష్టంగా చెబుతున్నది "కేసీఆర్ పాలనలో కనిపించిన అభివృద్ధి స్థాయిలను ప్రస్తుత ప్రభుత్వం చేరుకోలేకపోతోంది." రోడ్ల విస్తరణ, కాలువ వ్యవస్థ, స్మార్ట్‌లైటింగ్ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పని దిశలో స్థానికంగా మాగంటి గోపీనాథ్ పేరు వినిపిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రద్ధ పెట్టకపోవడం వల్ల ఈ ప్రాంతంలో కాంగ్రెస్‌పై నిరుత్సాహం పెరుగుతోందని పౌరులు పేర్కొంటున్నారు.ప్రజల అభిప్రాయాల ప్రకారం కేసీఆర్ పాలన పద్ధతి స్థిరత్వం, ప్రణాళికాబద్ధతకు కేరాఫ్‌గా ఉండగా, రేవంత్ వైఖరి ఎక్కువగా ప్రతిస్పందనాత్మకంగా, ప్రచారాధారితమైందని భావిస్తున్నారు. పథకాల నిరంతరత, బహుళ కార్యక్రమాల రూపకల్పన, శక్తివంతమైన బ్యూరోక్రసీ నియంత్రణ వంటి అంశాలలో కేసీఆర్ రికార్డు గుర్తు చేస్తున్నారు. కొత్త ప్రభుత్వంపై ఆశలు ఉన్నప్పటికీ, నిర్ణయాలు ఆలస్యం అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.2023లో కేసీఆర్ ఇచ్చిన హామీలను మించి అమలుచేస్తామని పార్టీ వర్గాలు ప్రకటించడం గ్రామీణ ప్రజల్లో విశ్వాసం కలిగించింది. రైతు బంధు, దళిత బంధు, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాలు ఇంకా గుర్తుండే స్థాయిలో ఉన్నాయి. ఇక కాంగ్రెస్ 2023 ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పాలను మించి పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామీణ ఓటర్లు కాంగ్రెస్‌ను విశ్వసించారు. హైదరాబాద్‌లో "వాగ్దానాలు కంటే వాస్తవ పనులు ముఖ్య" అన్న భావన బలంగా వినిపిస్తోంది.జూబ్లీహిల్స్ అసెంబ్లీ కేంద్రం, పట్టణ అభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన కృషితో ప్రత్యేక ప్రాధాన్యం పొందింది. మాగంటి గోపీనాథ్ రాజకీయ మైదానంలో పునరుద్ధరణకు ప్రజల విశ్వాసం ఒక బలమైన సంకేతమని స్థానిక విశ్లేషకులు గుర్తిస్తున్నారు. అదే సమయంలో, రేవంత్ రెడ్డి ప్రాధాన్యం గల నిర్ణయాలు హైదరాబాద్ మధ్యతరగతి వర్గంపై ప్రభావం చూపలేదని భావిస్తారు.ప్రస్తుత సామాజిక?రాజకీయ పరిస్థితులు చూస్తే, పట్టణ?గ్రామీణ రెండు స్థాయిల్లో కూడా కేసీఆర్ నాయకత్వంపై ఒక నోస్టాల్జియా కొనసాగుతున్నట్టు కనిపిస్తోంది. రాబోయే నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల అంచనాలను అనుసరించి పనిచేయగల సామర్థ్యం ఉంటేనే ఆ ప్రభావాన్ని తగ్గించగలదని నిపుణుల అంచనా.

# మధుయాష్కీని పరామర్శించిన మీనాక్షి నటరాజన్

## ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న మీనాక్షి



హైదరాబాద్ ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మంగళవారం నాడు బంజారాహిల్స్ లోని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ నివాసానికి వచ్చారు. ఇటీవల సెక్రెటరియేట్ లో స్వల్ప అస్వస్థతకు గురైన మధుయాష్కీ ని పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనపై కోర్టు తీర్పు, ప్రభుత్వ పరంగా చేపడుతున్న చర్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# గేమ్ ఛేంజర్ గా విజయ్...



చెన్నై, అక్టోబరు 14, తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈసారి తమిళ సుప్రసిద్ధ నటుడు తమిళనాడు రాజకీయాలను శాసించే పరిస్థితి కనిపిస్తోంది. ఆయన ఏర్పాటు చేసిన టీవీకే కు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మధురై నుంచి మొదలు పెడితే చెన్నై వరకు ఆయన నిర్వహించిన సభలకు భారీగా జనం వచ్చారు. దీంతో అక్కడ అధికార పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి. దీనికి తోడు వారంతా కూడా విజయ్ పార్టీ మీద విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఇది ఇలా ఉండగానే కరూర్ ఘటన జరిగింది. దీంతో విజయ్ మీద అధికార పార్టీ విమర్శలు చేయడం మొదలుపెట్టింది. రాజకీయంగా తొక్కే ప్రయత్నాన్ని విజయవంతంగా చేసింది.ఎప్పటికైనా నిజమే గెలుస్తుంది అనే సిద్ధాంతాన్ని నమ్మిన విజయ్.. తనమీద జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. కరూర్ ఘటనలో తన ప్రమేయం లేకపోయినప్పటికీ ఇబ్బంది పెడుతున్నారని.. పార్టీని అనవసరంగా విమర్శిస్తున్నారని అతడేకంగా సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. దీంతో సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది.. కరూర్ ఘటనపై తమిళనాడు ప్రభుత్వంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని తప్పు పట్టింది. ఇదంతా కూడా రాజకీయ కక్షతో చేస్తున్నారని ప్రశ్నించింది. కరూర్ ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కేంద్ర దర్యాప్తు బృందాన్ని ఆదేశించింది. అంతేకాదు ఈ వ్యవహారం మొత్తాన్ని కూడా సిబిఐ మాత్రమే చేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో టీవీకే పార్టీ అధినేత విజయ్ కి కాస్త ఉపశమనం లభించింది.గత నెల 27న కరూర్ ప్రాంతంలో తమిళ వెట్రి కట్చి అధినేత విజయ్ కరూర్ ప్రాంతంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ పెట్టారు. ఈ మీటింగ్ కు భారీగా జనం వచ్చారు. ఆ సమయంలో తొక్కిసలాట జరిగింది. ఆ ప్రమాదంలో 41 మంది చనిపోయారు. ఇంతమంది చనిపోయిన నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. తమిళనాడు అధికారులు దర్యాప్తు చేయడం పట్ల విజయ్, ఇతర నేతలు అభ్యంతర వ్యక్తం చేశారు. ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ అంజరియా తో కూడిన ధర్మసనం తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు చెప్పింది. విజయ్ కోరినట్టుగానే సిబిఐతో ఈ కేసును విచారించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు ఈ కేసులో తమిళనాడు రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం సేకరించిన ఆధారాలను సిబిఐ కి అప్పగించాలని పేర్కొంది.. ఈ ఘటనలో నిజాలను వెలికి తీసి.. ప్రజల ముందు ఉంచాలని.. సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.సుప్రీంకోర్టు దాకా ఈ కేసును తీసుకువెళ్లడంలో టీ వీ కే కార్యదర్శి బుస్సి ఆనంద్ కీలక పాత్ర పోషించారు. ఆయన విజయ్ కి నమ్మినబంటు లాగా ఉన్నారు. పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతమవుతున్నారు. ఆయన సీనియర్ రాజకీయ నాయకుడు కావడంతో.. రాజకీయ అనుభవాన్ని ఉపయోగించుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇంతటి కష్టకాలంలో విజయ్ అంతటి ధైర్యంతో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం ఆనంద్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. సుప్రీంకోర్టు టీవీ కేకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే నిజం బయటపడుతుందని.. డీఎంకే పార్టీ చేసిన దారుణం వెలుగులోకి వస్తుందని ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంత్రుల మధ్య మాటల మంటలు

## సీఎం దగ్గరకు పంచాయితీలు

హైదరాబాద్, అక్టోబరు 14, తెలంగాణలో పలువురు మంత్రుల మధ్య వివాదం కొనసాగుతోందని తెలిసిందే. ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ తనను అవమానించేలా మాట్లాడారని, క్షమాపణ చెప్పాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. వివాదం పెద్దది అవకూడదని భావించి మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పడంతో అంతా సర్దుకున్నట్లే అనిపించింది. కానీ ఇదే వివాదంలో మంత్రి వివేక్ వెంకటస్వామిపై అడ్లూరి లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై వివాదం సద్దుమణగలేదు. కులం ఆధారంగా కొందరు తనపై కుట్రచేస్తున్నారని వివేక్ ఆవేదన వ్యక్తంచేశారు. నిజామాబాద్‌లో జరిగిన మాలల ఐక్య సదస్సులో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యత నామీద ఉంది. పార్టీ గెలిస్తే కాంగ్రెస్ లో నాకు మంచి పేరు వస్తుందని కొందరు కులం కార్డుతో కుట్రలు చేస్తున్నారు. ఆ సమావేశంలో నేను ఎవరినీ ఏమీ అనలేదు. కానీ విషయంపై వివేక్ స్పందించలేదని అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. నేను మీటింగ్ లో నా ఫోన్ చూసుకుంటున్న. ఎవరినీ కించ పరచలేదు. ఆ తరువాత మరో మీటింగ్ జరిగితే అడ్లూరి లక్ష్మణ్ పక్కనే కూర్చొన్నాను. కానీ తాను మాదిగ అని అంటూ మాలలు తనను తక్కువ చేస్తున్నారనేలా మాట్లాడటం సరికాదు.అడ్లూరి లక్ష్మణ్ ను ప్రోత్సహించింది మా నాన్న వెంకటస్వామి (కాకా). నా తండ్రి వెంకటస్వామి జయంతి కార్యక్రమం కార్డులో అడ్లూరి లక్ష్మణ్ పేరు లేదని విమర్శించాడు. కానీ మంత్రి శ్రీధర్ బాబు తండ్రి జయంతి కార్యక్రమం కార్డులోనూ ఎవరి పేరు వేయలేదు. కొందరూ అడ్లూరి లక్ష్మణ్‌కు విషం ఎక్కిస్తు?న్నారు. దాంతో నాకు సంబంధం లేకున్నా వివాదాల్లోకి లాగే ప్రయత్నం చేస్తున్నారని' వివేక్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవిపై తనకు వ్యామోహం లేదని, దళితుల కోసం పోరాటం చేస్తున్న తనపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.నిజామాబాద్‌లో మాల సోదరుల ఆత్మీయ సమ్మేళనంలో సహచర మంత్రి వివేక్ తన గురించి మాట్లాడటం బాధాకరమన్నారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్. జయంతి కార్యక్రమాల్లో పేరు లేదని నేనెక్కడా మాట్లాడకపోయినా వివేక్ ఆ విషయాన్ని తనకు ఆపాదించారని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. వివేక్ తండ్రి వెంకటస్వామి జయంతి వేడుకలు ధర్మపురిలో నిర్వహించిన తరువాతే నేను హైదరాబాద్ బయలుదేరాను. నా శాఖ కార్యక్రమానికి వచ్చి.. వస్తాడా రాడా..వెళ్లిపొమ్మంటారా అని మాట్లాడటం సరికాదు. మంత్రి పొన్నం ప్రభాకర్ నన్ను జంతువుతో పోల్చి మాట్లాడతే కనీసం ఖండించలేదని బాధతో అడిగాను. మరుసటి రోజు వివేక్ వ్యక్తిగతంగా ఫోన్ కాల్ చేస్తాడని భావించా. కానీ అలా జరగలేదు. నేడు నిజామాబాద్‌లో వ్యక్తిగతంగా నా పేరు తీయడం, నాపై విమర్శలు చేయడాన్ని వివేక్ విజ్ఞతకే వదిలేస్తున్నా. నేను కాంగ్రెస్ నేతను. ఏమైనా సమస్య వస్తే రాష్ట్ర క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్నవారు కూర్చుని మాట్లాడుకోవాలి. ఇలా టార్గెట్ చేసి కామెంట్స్ చేయడం బాధాకరం. తోటి మంత్రి దళితుడిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించకపోగా.. అడిగినందుకు నన్ను తప్పు పడుతున్నారు. ఏం జరిగినా సరే.. నేను పార్టీ గీత దాటే వ్యక్తిని కాదని' అడ్లూరి స్పష్టం చేశారు.సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి విషయంలో ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలు అంటూ మీడియాలో వార్తలు వచ్చాయి.

మీడియాలో వచ్చిన వార్తలను పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లానని మంత్రి సీతక్క తెలిపారు. వీలైనంత త్వరగా వివాదానికి ఫుల్ స్టాప్ పడేలా చూడాలని పీసీసీ చీఫ్ ను కోరానన్నారు. ఆదివాసి వీర వనితలు సమ్మక్క సారలమ్మ ఆలయం అభివృద్ధి పనుల చుట్టూ ఏ చిన్న పాటి వివాదం ఉండకూడదన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా పిసిసి చీఫ్ దృష్టికి మీడియాలో వచ్చిన వార్తలను తీసుకెళ్లాను. సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యమైనవి. వాటి చుట్టూ ఎలాంటి అపార్థాలు లేకుండా, పనులు సజావుగా పూర్తి కావాలి. సున్నితమైన అంశం కావడంతో, వీలైనంత త్వరగా అపార్థాలు తొలగిపోయి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగేలా చూడమని కోరాను. అంతే తప్ప నేను ఎవరి మీద పిసిసి చీఫ్ కు ఫిర్యాదు చేయలేదు. మేడారం ఆలయం అభివృద్ధి మన అందరి బాధ్యత. పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా కొనసాగిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.తన శాఖలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పెత్తనం ఏంటని మంత్రి కొండా సురేఖ అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేడారం పనుల టెండర్లను తన అనుచరుడికి పొంగులేటి ఇప్పించే ప్రయత్నం చేయడం వివాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. ఏడు కోట్ల విలువైన టెండర్లకు సంబంధించి తన ప్రమేయం లేకుండా పొంగులేటి నిర్ణయాలు తీసుకునే ప్రయత్నం చేయడంతో కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేయాలని కొండా సురేఖ సిద్ధమైనట్లు ప్రచారం జరిగింది. ఇది తనకు అప్పగించిన మేడారం ఆలయం పనులు కనుక, సమస్య నిజమైతే వారితో మాట్లాడి పరిష్కరించాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి సీతక్క తీసుకెళ్లారు. తమపై సీతక్క కంప్లైంట్ చేశారని సహచర మంత్రులు అనే వరకు విషయం వెళ్లింది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ఆ మాత్రం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తెలంగాణ మంత్రులు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తుండటం సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు తలనొప్పిగా మారుతోంది.

# నోబెల్ వారికే ఎందుకొస్తాయి...

న్యూఢిల్లీ, అక్టోబరు 14, (న్యూస్ పల్స్) ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డు నోబెల్ బహుమతి. మానవాళికి అత్యుత్తమ సేవా అందించిన వ్యక్తులకు, సంస్థలకు ఈ నోబెల్ బహుమతిని అందిస్తారు. చేయడానికి చెందిన ప్రఖ్యాత శాస్త్రవేత్త, పారిశ్రామికవేత్త అయిన ఆల్ఫ్రేడ్ బెర్నడ్ నోబెల్ 1867లో డైనమైట్ ను కనుగొన్నారు. దీని ద్వారా ఆయన అత్యధికంగా డబ్బులు సంపాదించారు. అయితే ఆయన కనుగొన్నది డైనమైట్ దేనినైనా విధ్వంసం చేస్తుంది. తాను కనుగొన్నది విధ్వంసం చేసేది అని బాధపడ్డాడు. నీతో 1896లో ఆయన మరణించే ముందు తన ఆస్తిలో ఎక్కువ భాగాన్ని ఓ ట్రస్ట్ కు రిజర్వ్ చేశాడు. ఈ డబ్బు పై వచ్చే వడ్డీతో మానవాళికి ప్రయోజనకరమైన కృషి చేసిన వారికి బహుమతులు ఇవ్వాలని తన వీలునామాలు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో 1900వ సంవత్సరంలో నోబెల్ పేరు మీద ఫౌండేషన్ స్థాపించారు.1901 లో మొదటిసారి నోబెల్ బహుమతిని ప్రదానం చేశారు. అయితే అప్పటి నుంచి ఇప్పటివరకు ఎక్కువ శాతం యూదులకు మాత్రమే నోబెల్ శాంతి బహుమతులు వస్తున్నాయి? అలా ఎందుకు?నోబెల్ బహుమతి చరిత్రను పరిశీలిస్తే సుమారు 22 శాతం వరకు యూదులకే వచ్చింది. ప్రపంచ జనాభాలో యూదుల శాతం 0.2 శాతం మాత్రమే. కానీ వారి నిష్పత్తి కంటే 100 రేట్లు ఎక్కువగా బహుమతులు గెలుచుకోవడం వెనుక అనేక కారణాలు ఉన్నాయి. యూదుల్లో విద్యకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. చిన్నప్పటి నుంచే చదవడం, రాయడం వంటివి నేర్చుకుంటారు. మిగతా వారి కంటే వీరిలో అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉంటుంది. ప్రపంచంలో యూదులు ఏదైనా అధ్యయనం చేస్తే అది పక్కాగా ఉంటుంది. ప్రతి విషయాన్ని వారు గుడ్డిగా నమ్మరు. దానిపై పరిశోధనలు చేసి అసలు విషయం తెలుసుకుంటారు. విమర్శనాత్మకంగా ఆలోచన చేసి సరికొత్త ఆవిష్కరణలకు ప్రయత్నిస్తారు.సమాజంలో యూదుల బహిష్కరణ ఎక్కువగా ఉంటుంది. 2000 సంవత్సరాలుగా వీరు ప్రపంచవ్యాప్తంగా చెల్లా చెదురయ్యారు. ఇలా ఎక్కువగా వివక్షకు గురి కావడంతో కసి పెంచుకొని అనుకున్నది సాధించేలా ముందుకు వెళ్తారు. యూదులకు ఒకచోట ఉండడం అసలు ఇష్టం ఉండదు. సాంప్రదాయ వృత్తులకు వీరు దూరంగా ఉండి ఎక్కువగా జ్ఞానం పైనే దృష్టి పెడతారు. వీరిని ఎంతమంది విమర్శించినా.. వారి జీవనశైలిని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకున్నారు. జీవనోపాధి ఎక్కడ ఉంటే అక్కడికి తరలి వెళ్తారు. యూదుల కుటుంబాల్లో తల్లిదండ్రులు విద్యకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారు. ఎలాంటి వైఫల్యాలు ఎదురైనా.. వాటిని కట్టుకొని ముందుకు వెళ్లేలా చిన్నప్పటి నుంచే శిక్షణ ఇస్తారు. విజయం ఎలా సాధించాలో పలు రకాలుగా వారికి నేర్పుతూ ఉంటారు.యూదుల గురించి ఒకరి ద్వారా ఒకరు తెలుసుకున్న తర్వాత తమ మనుగడను కాపాడుకోవాలని ఎన్నో రకాలుగా పోరాటాలు చేస్తూ ఉంటారు. వీరిలో అత్యంత ప్రతిభావంతులు అయి ఉండడం వల్ల పరిశోధన రంగంలో విజయవంతం కావడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తారు. ఈ విధంగా యూదులు విజయం కోసం ఎక్కువగా శ్రమించి ప్రపంచంలో ప్రత్యేకంగా నిలుస్తారు. అందుకే వారికి ఎక్కువగా నోబెల్ బహుమతులు వస్తుంటాయి.

# హైదరాబాద్ టూ శ్రీశైలంగా వయా నల్లమల

## హెలి టూరిజం...

హైదరాబాద్, అక్టోబరు 14, తెలంగాణ పర్యాటక రంగానికి కొత్త ఉత్సాహం రానుంది. రాష్ట్ర ప్రభుత్వం హెలీ టూరిజానికి శ్రీకారం చుట్టింది. మొదటి దశలో హైదరాబాద్ నుంచి శ్రీశైలం వరకు హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభించేందుకు పర్యాటక శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే పర్యాటక శాఖ ప్రైవేట్ భాగస్వామ్యంతో కలిసి హెలికాప్టర్ సేవలను ప్రారంభించనుంది. 'ఈజ్ మై ట్రిప్' వంటి ప్రముఖ సంస్థలతో చర్చలు ఇప్పటికే పూర్తి అయ్యాయి. మొదట వారాంతాల్లో సేవలు నడిపి, ప్రజల ఆదరణ బట్టి సేవలను విస్తరించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త రూపురేఖలు రానున్నాయని అధికారులు చెబుతున్నారు.ఈ సేవలు హైదరాబాద్– శ్రీశైలం మధ్య అందుబాటులో ఉండనున్నాయి. హైదరాబాద్ నుంచి బయలుదేరిన హెలికాప్టర్ నల్లమల అడవులు, సోమశిల, అమరగిరి వంటి ప్రాంతాల అందాలను పై నుంచి చూపిస్తూ శ్రీశైలం చేరుకునేలా రూట్ ప్లాన్ సిద్ధం చేశారు. శ్రీశైలం ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉన్నందున, రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్లనున్నారు.ప్రస్తుతం హైదరాబాద్ నుంచి శ్రీశైలానికి రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు నుంచి ఆరు గంటలు పడుతోంది. అయితే హెలికాప్టర్ ద్వారా ప్రయాణిస్తే కేవలం గంటలోపే గమ్యం చేరుకోవచ్చు. దీంతో ఉద్యోగులు, కుటుంబాలు, అంతర్జాతీయ పర్యాటకులు వీకెండ్ ట్రిప్‌లకు సౌకర్యవంతంగా ఈ సేవలను ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది.

ఒక్కో ట్రిప్ కు ఆరుగురు నుండి 8 మంది

ఒక్కో హెలికాప్టర్లో ఆరుగురు నుంచి ఎనిమిది మంది ప్రయాణించే సీటింగ్ సామర్థ్యం ఉంటుంది. పర్యాటక శాఖ ఈ టూర్‌ను రెండు నుంచి మూడు రోజుల ప్యాకేజీ రూపంలో రూపొందిస్తోంది. ఇందులో ప్రయాణం, దర్శనం, వసతి వంటి అన్ని సౌకర్యాలు ఉంటాయి. త్వరలోనే టికెట్ ధరలు ఖరారు చేసి, బుకింగ్‌ల కోసం ప్రత్యేక వెబ్‌సైట్ మరియు మొబైల్ యాప్‌ను ప్రారంభించనుందిహెలీ టూరిజం విజయవంతమైతే, రెండవ దశలో వరంగల్, ములుగు జిల్లాల్లోని రామప్ప ఆలయం, లక్నవరం సరస్సు వంటి ప్రముఖ పర్యాటక ప్రాంతాలకు కూడా హెలికాప్టర్ సర్వీసులను విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో తెలంగాణ పర్యాటకం దేశ పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదిస్తుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటి గుమ్మం ముందు మనిషి పుర్రె కలకలం

విజయనగరం  డెంకాడ మండలంలోని ఊడికలపేట గ్రామంలో ఓ ఇంటి ముందు మనిషి పుర్రెకు పూజలు చేసిన ఘటన కలకలం రేపింది. స్థానిక ఎస్సై సన్యాసినాయుడు తెలిపిన వివరాల ప్రకారం, వ్యవసాయ కూలీ పొంతపల్లి పైడమ్మ ఇంటి గుమ్మం వద్ద సోమవారం తెల్లవారుజామున పసుపు, కుంకుమతో పూజ చేసిన పుర్రెను గుర్తించారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించి, ఫొటోలు తీసి పుర్రెను శ్మశానంలో పాతిపెట్టారు.

# గంజాయిని పట్టిస్తున్న డ్రోన్స్...

అదిలాబాద్, అక్టోబరు 14, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరి మండల పరిధిలో గంజాయి సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు ప్రారంభించింది. ఈ క్రమంలో ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ డ్రోన్ సహాయంతో పంట భూములపై పర్యవేక్షణ నిర్వహించారు. డ్రోన్ సర్వే ద్వారా గంజాయి మొక్కలు సాగు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, సంబంధిత మండల పోలీస్ అధికారులు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుని వెంటనే నిర్మూలన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ క్రమంలో కెరిమెరి మండలంలోని నారాయణగూడా గ్రామం, అంతపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాథోడ్ బాలాజీ అనే వ్యక్తి  వ్యవసాయ పొలంలో పత్తి, కంది పంటల మధ్యలో అంతరపంటగా గంజాయి సాగు చేశాడు. గాలింపు చర్యల్లో భాగంగా మొత్తం 51 గంజాయి మొక్కలు గుర్తించారు.

ఆ మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ మాట్లాడుతూ.. గంజాయి సాగు, రవాణా, అమ్మకం, వినియోగం చట్టపరంగా తీవ్ర నేరం అని, ఈ అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయనీ, గత జూన్ 2025 నుండి ఇప్పటికి  ఆసిఫాబాద్ సబ్ డివిజన్ లో 51 కేసులు కాగా, 560 మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలు స్వయంగా ఈ నేరాలకు దూరంగా ఉండి, గంజాయి సాగు జరుగుతున్న సమాచారాన్ని వెంటనే డయల్ 100 లేదా 8712670551 నంబర్‌కు కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి మరియు తగిన పారితోషికం అందించబడుతుందని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ పేర్కొన్నారు. గంజాయి రవాణా, సరఫరా, అమ్మకం లేదా మొక్కల పెంపకం జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా అణచివేయడమే లక్ష్యంగా పోలీసులు నిరంతర పర్యవేక్షణ చర్యలను కొనసాగిస్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. గ్రామాల పరిధిలో డ్రోన్ సర్వేలు, స్థానిక పోలీస్ బృందాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, కెరమెరి ఎస్సై మధుకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి ఇంటర్నేషనల్ బ్రాండ్

హైదరాబాద్, అక్టోబరు 14, అరుదైన లోహాల అన్వేషణ కోసం సింగరేణి సంస్థ హైదరాబాద్‌లో ఒక అంతర్జాతీయ కార్యాలయం ఏర్పాటు చేయనుంది. దీని కోసం ఫ్యూచర్ సిటీలో పది ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ప్రకటించారు. విదేశీ నైపుణ్యం కలిగిన సంస్థలతో ఒప్పందాలు చేసుకునేందుకు ఈ కార్యాలయం కేంద్రంగా నిలుస్తుంది. బొగ్గు ఉత్పత్తితో పాటు ఖనిజాల వెలికితీత రంగంలోకి అడుగు పెడుతున్న సింగరేణి.. త్వరలోనే భవన నిర్మాణ పనులను మొదలుపెట్టనుంది.తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అంతర్జాతీయ స్థాయిలో తన కార్యకలాపాలను విస్తరించడానికి సిద్ధమవుతోంది. ముఖ్యంగా అరుదైన లోహాల అన్వేషణ , వెలికితీతకు అనుమతులు పొందిన నేపథ్యంలో.. విదేశీ సంస్థలతో సహకారం కోసం హైదరాబాద్‌లో ఒక అంతర్జాతీయ కార్యాలయాన్ని స్థాపించాలని ప్రణాళికలు రచిస్తోందిఫ్యూచర్ సిటీలో సింగరేణి కార్యాలయం ఏర్పాటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్‌లో పది ఎకరాల స్థలాన్ని సింగరేణికి కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. సీఎం ప్రకటన సింగరేణి అంతర్జాతీయ లక్ష్యాలకు మద్దతుగా నిలిచింది.హైదరాబాద్‌కు సమీపంలో, ఏడు మండలాల పరిధిలో ఉన్న 56 గ్రామాలను కలుపుతూ 30 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీని ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. అంతర్జాతీయ సంస్థలను పరిశ్రమలు నెలకొల్పేందుకు ఆహ్వానిస్తున్న ఈ ప్రాంతంలో సింగరేణికి పది ఎకరాలు కేటాయించడానికి నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన హక్కు పత్రాలను అప్పగించేందుకు చర్యలు చేపట్టనున్నారు.స్థలం అందుబాటులోకి వచ్చిన వెంటనే.. సింగరేణి తన అంతర్జాతీయ స్థాయి కార్యాలయ నిర్మాణానికి సన్నద్ధమవుతోంది. ఈ భవనానికి సంబంధించిన నమూనాల కోసం ఇప్పటికే నిపుణులతో సంప్రదింపులు జరుపుతోంది. సింగరేణి సీఎండీ ఎన్. బలరాం మాట్లాడుతూ.. 'భవిష్యత్ అవసరాలకనుగుణంగా' ఈ ఆఫీస్ రూపుదిద్దుకుంటుందని తెలిపారు. దశాబ్దాలుగా బొగ్గు ఉత్పత్తికి పర్యాయపదంగా ఉన్న సింగరేణి, ఇప్పుడు అరుదైన లోహాలు వంటి కీలకమైన ఖనిజాల అన్వేషణ దిశగా అడుగులు వేస్తోంది.

లిథియం, టైటానియం వంటి అరుదైన ఖనిజాలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని.. ఈ లోహాలను గుర్తించడం, వెలికితీయడం కోసం వివిధ దేశాలలోని నైపుణ్యం కలిగిన సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని సంకల్పించింది. హైదరాబాద్‌లో అంతర్జాతీయ కార్యాలయం ఏర్పాటు చేయడం ఈ భాగస్వామ్యాలకు ఒక కేంద్రంగా పనిచేయనుంది.ఈ విస్తరణ సింగరేణికి మాత్రమే కాకుండా... తెలంగాణ రాష్ట్రానికి కూడా అపారమైన ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాలను చేకూర్చనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఖనిజాల వెలికితీత రంగంలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది.

ఈ కొత్త కార్యాలయం ద్వారా విదేశీ పెట్టుబడులు, నూతన సాంకేతికత రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయి. ఈ ముందడుగుతో సింగరేణి ఒక రాష్ట్ర సంస్థ స్థాయి నుంచి అంతర్జాతీయంగా విస్తరించే సంస్థగా మారుతోంది.

## బౌద్ధమతం స్వీకరించిన అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి






**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** : తేదీ,14,10,2025, మంగళవారం నాడు, జోగిపేట పట్టణంలో, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1956, అక్టోబర్ 14, వ తారీఖున, బౌద్ధ మతాన్ని స్వీకరించిన సందర్భంగా, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన, దళిత సంఘాల నాయకులు, మొగులయ్య, మల్లేశం,సంజీవయ్యలు, మాట్లాడుతూ, నాయకులు భారతదేశంలో, నిచ్చెన వేట్ల వ్యవస్థ, రూపాన్ని నిర్మూలించడం కోసం, డాక్టర్, బాబా సాహెబ్ అంబేద్కర్, 10,వ తారీకు, 1956,లో, బౌద్ధ మతాన్ని స్వీకరించారు ఆ ఒక్క పిలుపుతో నాగపూర్ పట్టణంలో ఆరు లక్షల మంది సమక్షంలో, బౌద్ధ మతాన్ని స్వీకరించారు, కులమతాలకు సంబంధం లేకుండా, మనుషులందరూ సమానమని ఆయన అన్నారు, కావున రాబోయే రోజుల్లో, బౌద్ధ మతాన్ని విస్తృతంగా ప్రచారం చేసి, ప్రతి గ్రామంలో బౌద్ధం బహుజనులందరినీ, ఐక్యం చేయాలని వాళ్లు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, జగ్గల్ల పోచయ్య, రాజు, మహేష్, పరిపూర్ణ పద్మారావు, కుమార్, బట్ట నరసింహులు, అరవింద్, ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.....

# యూనియయ్ బ్యాంక్ లో అగ్ని ప్రమాదం

ఏలూరు నగరంలోని  శనివారపు పేట రోడ్డులో సెయింట్ ఆన్స్  కళాశాల పక్కనే యూనియన్ బ్యాంకు ను నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయంఒక్కసారిగా యూనియన్ బ్యాంకులో మంటలు చెలరేగి పొగలు కమ్ముతూ ఉండడంతో.  గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను  అదుపుదల చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు ఆస్తి నష్టం ఉంటుందని ఫైర్ ఆఫీసర్ రామకృష్ణ తెలిపారు. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్న ఏలూరు డిఎస్పి పరిస్థితిని సమీక్షించారు

# బై పోల్ వార్

# రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకం




హైదరాబాద్, అక్టోబరు 14, తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయం వేడెక్కుతోంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు జూబ్లీహిల్స్ బైపోల్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ అయితే ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయ్. జూబ్లీహిల్స్ నియోజకవర్గం సిట్టింగ్ స్థానం కావడంతో బీఆర్ఎస్ ఈ ఉప ఎన్నికను సీరియస్‌గా తీసుకుంది. తమ సీటును తిరిగి గెలిచి తీరాలనే ప్లాన్‌తో గ్రౌండ్‌లోకి దిగింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డైరెక్షన్‌లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తోంది గులాబీ దళం. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఇప్పటికే జూబ్లీహిల్స్ పొలిటికల్ పిచ్‌లో హీట్‌ను క్రియేట్ చేసింది.రేవంత్ సర్కార్ పవర్‌లోకి వచ్చి రెండేళ్లు కావొస్తోంది. ఈ 20 నెలల కాలంలో రేవంత్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని బీఆర్ఎస్ చెప్పుకుంటూ వస్తోంది. అది నిజమని జూబ్లీహిల్స్ రిజల్ట్ ద్వారా ప్రూవ్ చేయాలనుకుంటోంది కారు పార్టీ. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపోటములు రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాలను తీవ్ర ప్రభావం చూపుతాయన్న అంచనాలున్నాయి.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో చేసిన కామెంట్స్ రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. హైదరాబాద్‌లో అభివృద్ధి తిరిగి గాడిన పడాలంటే కేసీఆర్ మళ్లీ రావాలని, అది జూబ్లీహిల్స్ నుంచి మొదలు కావాలని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారన్న కేటీఆర్..మళ్లీ ఎప్పుడెప్పుడు బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా అని ఎదురుచూస్తున్నారని చెప్పారు.అయితే మళ్లీ ఎన్నికలు రావడానికి రెండేళ్ల సమయం ఉందని, కానీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలిస్తే రాష్ట్రంలో ఏమైనా జరగవచ్చని కేటీఆర్ కామెంట్ చేశారు. జూబ్లీహిల్స్ బైపోల్‌లో బీఆర్ఎస్ గెలిస్తే రెండేళ్లు ఆగాల్సిన పనిలేదని కేటీఆర్ చెప్పడం చర్చనీయాంశం అవుతోంది. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిచి అధికార కాంగ్రెస్ పార్టీ ఓడిపోతే ఏమైనా జరగొచ్చన్న కేటీఆర్ మాటల వెనుక ఆంతర్యం ఏమై ఉంటుదన్న చర్చ జరుగుతోంది.సీఎం రేవంత్ రెడ్డిపై అధిష్టానం అసంతృప్తి, రేవంత్‌కు మంత్రులకు మధ్య విభేదాలు, మంత్రివర్గంలోని చాలా మంది మంత్రుల మధ్య గొడవలు, తమకు ఏ పనులు కావడం లేదన్న అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేల అసంతృప్తులను దృష్టిలో పెట్టుకుని కేటీఆర్ ఈ వ్యాఖ్యలను చేశారన్న టాక్ వినిపిస్తోంది. అధికారంలో ఉండి కూడా కాంగ్రెస్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలవలేకపోతే అది ఆ పార్టీపైనా, ప్రభుత్వంపైనా తీవ్ర ప్రభావం చూపడం ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలిస్తే దాని ప్రభావం రేవంత్ సర్కార్‌పై ఉంటుందని కేటీఆర్ చెప్పకనే చెబుతున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేంత తీవ్రంగా ఉంటుందా అన్నదే ఇక్కడ ఇంట్రెస్టింగ్ పాయింట్. ఎందుకంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ గెలిస్తే కాంగ్రెస్ పాలనతో విసిగిపోయిన ప్రజలు రెండేళ్ల వరకు ఎదురుచూడాల్సిన అవసరం లేదని, అంతలో ఏమైనా జరగొచ్చని, పరోక్షంగా రేవంత్ సర్కార్ పడిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నట్లుగా కేటీఆర్ కామెంట్ చేశారన్న టాక్ వినిపిస్తోంది.అందుకే సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని చెబుతున్నారు. బైఎలక్షన్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని, అప్పుడు రాష్ట్రంలో ఏమైనా జరగొచ్చని కేటీఆర్ చెప్పడంలో అంతర్యం అదేనన్న చర్చ జరుగుతోంది. జూబ్లీహిల్స్ ఫలితం ఎలా ఉండబోతుందో..ఉప ఎన్నికలో గెలుపోటములు రాష్ట్ర రాజకీయాలను ఎంతలా ప్రభావితం చేయబోతున్నాయో చూడాలి మరి.

## ప్రజా ప్రభుత్వంలో విద్యారంగం ప్రతిష్టాత్మకము

## ప్రతి విద్యార్థి స్కూల్లో ఉండాలి

## జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 14:** ప్రజా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మంగా తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ స్కీం ప్రగతిని సమీక్షించారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద నిధులకు సంబంధించిన ఒప్పందం పాఠశాల యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం మధ్యన జరిగింది. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పాఠశాల యాజమాన్యాలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలి తప్ప విద్యార్థులను బయటికి పంపడానికి వీలులేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, డీఈవోలు, సంక్షేమ శాఖల అధికారులు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యా హక్కు చట్టం, బెస్ట్ అవైలబుల్ స్కీం ఏం చెబుతుంది, పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వ యంత్రాంగం మధ్య




జరిగిన ఒప్పందం లో ఏ ఏ అంశాలు ఉన్నాయో పాఠశాలల యాజమాన్యాలను పిలిచి వివరించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పాఠశాలల వారీగా ఉన్న బకాయిల వివరాలను వెంటనే పంపాలని కలెక్టర్లకు సూచించారు. బకాయిల్లో కొంత మొత్తాన్ని వెంటనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా, వైద్య రంగాలపై జిల్లా కలెక్టర్లు సీరియస్ గా దృష్టి సారించాలని పెండింగ్ బిల్స్ ఏమైనా ఉంటే ఆర్థిక శాఖ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు రాకపోతే కొన్నిచోట్ల పాఠశాలలు మూత వేశారని సమాచారం ఉంది.  బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు ఎప్పటికప్పుడు రాకపోతే కొన్ని పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఉందని అధికారులు నివేదిస్తున్నారు, కేవలం బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులపై ఆధారపడితే అది ప్రముఖ పాఠశాల ఏ విధంగా అవుతుందని జిల్లా కలెక్టర్లను డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. డీఈవో లు వెంటనే అన్ని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను సందర్శించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది? ప్రభుత్వ నిబంధనలు సరిగా పాటిస్తున్నారా? లేదా? ఆయా పాఠశాలల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నాయి? వెంటనే నివేదిక సమర్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

గడిచిన ఏడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం సూచించారు.  ప్రస్తుతం ఆ విద్యార్థులంతా ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు, ఉన్నత విద్యకు వెళ్లారా ?లేదా? తదితర వివరాలు సేకరించాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్లు, అధికారులు స్వయంగా పర్యవేక్షించి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కొనసాగుతున్న పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడాలని మంత్రి  లక్ష్మణ్ కుమార్ అధికారులను కోరారు.  సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, సాంఘిక సంక్షేమ శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రకాశ్, సాంఘీక సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ తదితరులు పాల్గొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా  నుండి జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ  సంక్షేమ అధికారులు వినోద్ కుమార్, పద్మజా, కాంతమ్మ, డిఈఓ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 14:**జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ ఎఫ్ బి ఎస్) కేంద్ర సహాయం ఎన్ ఎస్ ఎ పి లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు, వారి కుటుంబ ప్రధాన జీవనాధారదారుడు (మహిళ/పురుషుడు) మరణించిన సందర్భంలో, కుటుంబ పోషణ నిమిత్తం బాధిత కుటుంబానికి ఒకేసారి రూ. 20,000/- (ఇరవై వేలు రూపాయలు మాత్రమే) సహాయంగా అందించబడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కుటుంబ ప్రధాన జీవనాధారదారుడి వయస్సు 18 సంవత్సరాలకు మించి 60 సంవత్సరాల లోపు ఉన్న వారు మరణించిన సందర్భంలోఈ పథకం కుటుంబ ప్రధాన జీవనాధారదారుడు పై ఆధారపడి ఉన్న జీవిత భాగస్వామి మైనర్ పిల్లలు, పెళ్లికాని కుమార్తెలు మరియు ఆధారపడిన తల్లిదండ్రులు, మైనర్ సోదరులు/సోదరీమణులు కుటుంబంగా పరిగణిస్తూ బాధిత కుటుంబానికి ఒకేసారి 20 వేలరూపాయలు ఆర్థిక సహాయంగా అందించడం జరుగుతుందన్నారు.

తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబం మాత్రమే NFBS కింద అర్హత కలిగి ఉండి వితంతువు మరియు/లేదా మైనర్ పిల్లలను %బాజ/రా% గృహాలకు చెందిన కుటుంబాలు, మైనర్ పిల్లలు అనాథలుగా ఉన్న కుటుంబాలకు, ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది మైనర్ పిల్లలు వైకల్యంతో ఉన్న కుటుంబాలకు, ఒకే ఒక్క బిడ్డ ఆడపిల్ల అయిన కుటుంబాలకు, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది మైనర్ పిల్లలు అందరూ బాలికలే ఉన్న కుటుంబాలకు, ఒకే బిడ్డ ఉన్న కుటుంబాలకు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, మైనారిటీలు మరియు %దీజ/రాజ% వర్గాలకు చెందిన కుటుంబాలకు ఈ పథకం ద్వారాప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అర్హులైన వారు పరిధిలోని మండల తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం కింద లబ్ది పొందాలని ఆ ప్రకటనలో కలెక్టర్ సూచించారు.

# నూజివీడు ఆద్య తో రైతుకు లాభం

## ఏరియా సేల్స్ మేనేజర్ రాజబాబు










**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 14 :** నూజివీడు ఆద్య పత్తి విత్తనాలు అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని రైతులకు అధిగా దిగుబడినిచ్చి,

లాభం చేకూరుస్తుందని నూజివీడు సీడ్స్ ఏరియా సేల్స్ మేనేజర్ రాజబాబు అన్నారు. గురువారం హాజీ పూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం లోని రైతు జువ్వడి సత్యనారాయణ రావు(నూజివీడు సుబీజ్ కిసాన్) వ్యవసాయ క్షేత్రంలో నూజివీడు సీడ్స్ కంపెనీ ప్రతి నిధులు ఆద్య 1134 అనే రకం పత్తి పంట పై రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు రైతుని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన రైతులు ఆద్య 1134 రకం పత్తి పంటను వీక్షించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్ రాజబాబు మాట్లాడుతూ...నూజివీడు కంపెనీ ఆద్య పత్తి వంగడం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుంటుంది. తక్కువ పంట కాలం ఉండడంతో గులాబి రంగు పురుగు ఉధృతి నుండి తప్పించుకుని, తొందరగా పత్తి కోతకు వచ్చి రెండో పంటకు అనుకూలంగా ఉంటుందన్నారు. అదేవిధంగా అధిక దిగుబడిని కూడా ఇస్తుంది అని తెలిపారు.వేసంగి పంటలో అధిక దిగుబడి నిచ్చే నూజివీడు సీడ్స్ వారి వరి వంగడాలైన పుష్కల్,సింధు, విన్నర్ మొక్కజొన్న విత్తనాలు కూడా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని రైతులకు వివరించారు. నూజివీడు సీడ్స్ కంపెనీ రైతులకు లాభం చేకూర్చే విధంగా కొత్త వంగడాలను తయారు చేయడంలో ముందుంటుందని తెలిపారు.ఈ క్షేత్ర ప్రదర్శనకు సుమారుగా ఐదు గ్రామాల రైతులు, డీలర్ తప్పని ప్రశాంత్, నూజివీడు సీడ్స్ సిబ్బంది వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకులపై పోలీస్ లకు పిర్యాదు



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 14** బీజేపి నాయకులపై బిఆర్ఎస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో మంగళవారం పిర్యాదు చేశారు. అనంతరం పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు లు మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌశిక్ రెడ్డిపై అవాకులు, చెవాకులు పేలితే సహించేది లేదన్నారు. ప్రజల్లో ఎమ్మెల్యేకు ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. మరో మారు తమ నాయకుడిపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో చిలుముల రామస్వామి, ఎండి జానీ, మొలుగూరి వసంత్, మంద రాజేష్, జే కే పొనగంటి శ్రీధర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజీలను రోడ్డుపక్క ఉన్న గడ్డిని దగ్గరుండి శుభ్రం చేయించిన

### కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గ 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్లోని బోనకల్ మెయిన్ రోడ్డు నందు సైడ్ డ్రైనేజీలను డ్రైనేజీ పక్కన గడ్డి మొక్కలను మెయిన్ రోడ్డు మీద ఉన్నాను మట్టి కుప్పలను మున్సిపాలిటీ సిబ్బంది సహాయంతో శుభ్రం చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శంకర్, జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి రాజన్న ఆలయ అభివృద్ధిని అడ్డుకోవడం సిగ్గుచేటు, న్యాత నవీన్.

నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు.
అభివృద్ధిపై కుట్రలు, కుతంత్రాలు చేస్తే మీ ఇళ్లను ముట్టడిస్తాం.
అభివృద్ధిని ఓర్వలేక పోతున్న బిజెపి నేతలను ప్రజలు సహించవద్దు.
మీరు అభివృద్ధిని అడ్డుకుంటే, యూత్ కాంగ్రెస్ అడ్డుగోడగా నిలబడుతుంది.
రాజన్న ఆలయ ప్రధాన ద్వారం ముందు సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గత ప్రభుత్వాల హయాంలో గత పాలకులు చేయలేని వేములవాడ రాజన్న ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వంలో సుమారు 150 కోట్ల రూపాయలతో బీసీ నాయకుడు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అభివృద్ధి చేయడానికి ముందుకు వస్తే బిజెపి నాయకులు ఓర్వలేకపోతున్నారని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు న్యాత నవీన్ విమర్శించారు.

వేములవాడ రాజన్న ఆలయం ముందు బిజెపి నేతలు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం రాజన్న ఆలయం ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, వేములవాడ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పాలకులు ఇచ్చిన హామీలు కూడా ప్రజలకు సక్రమంగా నెరవేర్చలేదని, కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి చేస్తే సహించలేక అడ్డుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే యూత్ కాంగ్రెస్ అక్రమార్కులకు అడ్డుగోడగా ఉంటుందని స్పష్టం చేశారు. గృహ నిర్మాణం చేసుకుంటే ఇంట్లో ఉండి పనులు చేసుకునే పద్ధతి ఎక్కడైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధికి మీ సలహాలు సూచనలు ఇవ్వండి కానీ లేనిపోని కుట్రలు, కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోవడం మానుకోవాలని ఆయన బిజెపికి హితువు పలికారు. కావాలని అభివృద్ధిని అడ్డుకుంటే బీజేపీ నేతల ఇండ్లను త్వరలో ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ అధ్యక్షుడు సీట్ల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమురళి, లావుడియా శేఖర్, నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఎన్నారం సాగర్, రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రోమాల ప్రవీణ్ కుమార్, అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, రూలర్ కోఆర్డినేటర్ ప్రసాద్, కోఆర్డినేటర్ సామల రజనీకాంత్, పట్టణ మైనార్టీ జనరల్ సెక్రటరీ షాహిద్ పాషా, నక్క సాయి, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, కాసర్ల అరుణ్, సందెల శశికుమార్, మ్యాదరి జాన్సన్, నే దూరి రాకేష్, శివ , దీపక్, నవీన్ తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజన్న కోడెల ఉచిత పంపిణీ ఈ నెల 17వ తేదీన.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ఈనెల 17వ తేదీన వేములవాడ రాజన్న ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో గల కోడెలను రైతులకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఎం .హరిత ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ గోశాలలోని 200 కోడెల జతలను శుక్రవారం రోజున రైతులకు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతులు అర్హులని ఆమె స్పష్టం చేశారు. కోడెల కోసం అర్హత కలిగిన రైతులు జిల్లా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హులైన రైతులు పట్టాదారు పాసు బుక్కు, ఆధార్ కార్డు మొదలకు సంబంధిత ధ్రువపత్రాలతో సంబంధిత వెబ్సైట్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. కోడెలు పంపిణీ చేసే రోజున రైతులు ఆన్లైన్లో నమోదు చేసిన ఆయా సర్టిఫికెట్ల పత్రాలు వెంట తీసుకురావాలని తెలిపారు. అర్హులైన రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. గురువారం ఉదయం వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని కోడెలు తీసుకు వెళ్ళని వారు పత్రాలతో రావాలని కలెక్టర్ తెలిపారు.

జియో టాకింగ్ ఉన్న కోడెలు, వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేయడంతో జీవాలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా, పక్కాగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## రాజన్న దర్శనాలపై ప్రభుత్వ నిర్ణయానికి బిజెపి స్వాగతం.

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల దర్శనాలను నిలిపి వేయడాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవల ఆందోళన చేపట్టిన భారతీయ జనతా పార్టీ, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది. భక్తుల మనోభావాలను దెబ్బ తినకుండా ఆలయ ఆవరణలోనే దర్శనాలు, అర్జిత సేవలు కొనసాగించాలన్న కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడం హర్షదాయకమని వేములవాడ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ తెలిపారు. బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయం ముందు ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు కొనసాగడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డిబోయిన గోపి మాట్లాడుతూ భక్తులను రాజన్న దర్శనం నుండి దూరం చేయడం తప్పు అని అన్నారు. రాజన్న భక్తుల విశ్వాసాలను కాపాడడం, హిందువుల మనోభావాలను గౌరవించడం బిజెపి ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధికి బిజెపి పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదు, కానీ అభివృద్ధి పేరుతో భక్తులపై అన్యాయం జరగకూడదు అని పేర్కొన్నారు. భీమేశ్వర ఆలయంలో అర్జిత సేవల మార్పులను బిజెపి పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. బిజెపి పార్టీ పోరాటం ఇక్కడ ఉన్న లోకల్ కాంగ్రెస్ నాయకులకు అర్థం కాలేదు కానీ రాష్ట్ర ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ వారికి అర్థమయ్యే మా పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పార్క్ సలహాలతో, సమాలోచనలు జరిపి తీర్పు వెలువరించడం హర్షించదగ్గ విషయం అన్నారు. దేవాలయాల నిర్మాణాలు కాంకేట్ కాకుండా సంప్రదాయ రాతి నిర్మాణాలకి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు ఎర్ర మహేష్, పొన్నాల తిరుపతిరెడ్డి, లింగంపల్లి శంకర్, సంటి మహేష్, రేగుల రాజకుమార్, మెరుగు లక్ష్మణ్, పిన్నింటి హనుమాన్లు, వివేక్ రెడ్డి, గుంటి కనకయ్య, నరేందర్, శేఖర్, చిక్కుడు మల్లేశం, జవ్వాజి శేఖర్ , జూకంటి అఖిల్, రేగుల శ్రీకాంత్, నామల శేఖర్, బుర్ర మనీష్, గుడిసె మనోజ్, రేగుల సంతోష్, బిల్లా కృష్ణ హరి, బాలరాజు, శేఖర్ మరియు బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి

### జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసిందన్నారు. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, %ు=% కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకు గాను http //www.telangana.gov.in/telanganarising అనే లింక్ ద్వారా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

*తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలోపాలుపంచుకోండి :
https://www.telangana.gov.in/telanganarising/

TELANGANA RISING 2047
Take Citizen Survey Now

## ఈనెల 18న జరగబోయే బిసి బంద్ ను విజయవంతం చేయండి..

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు రమాదేవి పిలుపు



**హైదరాబాద్ అక్టోబర్ 14 ప్రజాబలం ప్రతినిధి:**బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల కేటాయింపు విషయం లో హైకోర్ట్ తీర్పును వ్యతిరేకిస్తూ బీసీ జేఏసి ఈనెల 18న ఇచ్చిన బిసి బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు రమాదేవి పిలుపు నిచారు. ఈనెల 18న జరగబోయే బిసి బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం విద్యానగర్ నుండి ఉస్మానియ విశ్వవిద్యాలయం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు.అనంతరమం బిసి భవన్ లో మీడియా సమావేశం లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఏ.లతా, ప్రదాన కార్యదర్శి కటుకురి లక్ష్మి లతో కలిసి మాట్లాడారు.బీసీలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందుకు పిలుపునిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.జనాభాలో 60% పైగా ఉన్న బీసీలకు విద్యా ఉద్యోగ అధిక రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బీసీలకు రిజర్వేషన్ లేకపోవడం వలన సామాజిక వెనకబాటుకు గురవుతున్నారని మండల కమిషన్ సిఫార్సుల మేరకు బీసీలకు దేశవ్యాప్తంగా రాష్ట్రాల వ్యాప్తంగా 50% పైగా రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు బీసీలు ఇప్పటికైనా చైతన్య గా ఉండి రాజ్యాధికార ఉద్యమంలో పాల్గొనాలని ఆమె పిలుపు నిచ్చారు. 18న జరగబోయే బందులో వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు తదితర రంగాల వారు స్వచ్ఛందంగా బందులో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు లతా సింగ్,కనినర్ మంజువాని తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 14:**తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వే లో రాష్ట్రంలోని ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, %ు=% కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను http //www.telangana.gov.in/telanganarising అనే లింక్ ద్వారా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలియచేసారు.

*తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సిటిజన్ సర్వేలోపాలుపంచుకోండి :
https://www.telangana.gov.in/telanganarising/

TELANGANA RISING 2047
Take Citizen Survey Now

## నమ్ముకున్న కుటుంబానికి జీవనోపాధి కల్పించిన పల్లా కిరణ్

### చికెన్ ఫెదర్ రిమూవల్ మిషన్ స్విచ్ ఆన్ చేసిన పల్లా రన్వీర్ జాన్ రాములు



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజాబలం)** ఖమ్మం నగరం ముస్తఫానగర్ ప్రాంతంలోని పల్లా జాన్ రాములు కాంప్లెక్స్ నందు స్పందన చికెన్ సెంటర్ ను పల్లాకిరణ్ ని నమ్ముకుని ఉన్న కుటుంబానికి జీవనోపాధి కోసం సొంత ఖర్చులతో చికెన్ షాప్ ఏర్పాటు చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించాడు పల్లా కిరణ్ వెంట నడుస్తున్న పల్లా స్పందన కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలని ఉద్దేశంతో తన సొంత కాంప్లెక్స్ లో పల్లా స్పందనకి చికెన్ షాప్ ఏర్పాటు చేసినారు అనంతరం చికెన్ ఫెదర్ రిమూవల్ మిషన్ స్విచ్ ను పల్లా రన్వీర్ జాన్ రాములు ఆన్ చేసినారు ఈ కార్యక్రమంలో అభిమానులు బంధువులు తదితరులు పాల్గొన్నారు





## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటుపడినవారికే పట్టం ఏఐసీసీ కార్యదర్శి, పరిశీలకురాలు శ్రీమతి డా. అంజలి నింబాల్కర్

### రాహుల్ గాంధీ ఆలోచననకనుగుణంగా తెలంగాణాలో డీసీసీ అభ్యర్థుల ఎంపికలో కొత్త ఒరవడి..

**కూకట్పల్లి (ప్రజాబలం) అక్టోబర్ 14:** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట లోని లియో బంక్వ్యాట్స్ హాల్ లో నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్




ఆధ్వర్యంలో జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడి అభ్యర్థి ఎంపిక కోసం జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సంఘటన్ సృజన్ అభియాన్ ముఖముఖి ప్రత్యేక సమావేశనికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసీసీ కార్యదర్శి, పరిశీలకురాలు డా. అంజలి నింబాల్కర్, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరైనారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి, పరిశీలకురాలు డా. అంజలి నింబాల్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేసిన నాయకులకే పార్టీ అధిష్టానం పట్టం కడుతుందని అన్నారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ లో ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉంటుందని, పార్టీ నాయకుల, కార్యకర్తల అభిష్టానానికి అనుగుణంగా డీసీసీ అధ్యక్షుల నియమాకం జరగాలని రాహుల్ గాంధీ స్పష్టం చేయడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనకనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. సంస్థాగతంగా పార్టీని పటిష్టం చేసేందుకు డీసీసీ నియామకాలు పార్టీ అధిష్టానం చేపడుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, కార్యదర్శులు దండుగుల యాదగిరి, గాలి బాలాజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు గోపిశెట్టి రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, తూము వినయ్, సాధు ప్రతాప్ రెడ్డి, కర్క పెంటయ్య, గంధం యేసు రాజు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్, అనుబంధ సంఘల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నరాజనాల శ్రీహరి



**హైదరాబాద్ అక్టోబర్ 14 ప్రజాబలం ప్రతినిధి:**ఏఐసీసీ ప్రతినిధి అవి జ్యోత్ పట్నాయ కు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజనాల శ్రీహరి దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల రాజకీయ నేపథ్యంలో ప్రజలకు పార్టీకి సంబంధాలతో సేవ కార్యక్రమంలో పాలుపంచుకొని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకు వెళ్తానని కోరానన్నారు. దీన్ని స్పందించిన ఏఐసిసి ప్రతినిధి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పూలపాకవరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ . రాజీవ్ యూత్ జిల్లా అధ్యక్షుడు సోలో విజయ్...తదితరులు పాల్గొన్నారు.

## నదిలో చిక్కుకున్న యువకులు క్షేమంగా బయటకు తీసిన గ్రామస్తులు

నిర్మల్ కడెం మండలం లక్ష్మీసాగర్ గ్రామ సమీపంలోని గోదావరి కుర్రులో చిక్కుకున్న ఇద్దరు యువకులను క్షేమంగా బయటకు తీశారు గ్రామస్థులు.. మద్ది పడగ గ్రామానికి చెందిన రాజ్ కుమార్, రాజేష్ లు నదిలో చేపలు పడుతుండగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో ఒకేసారి వరదా రావడంతో కుర్రు లో చిక్కుకున్నారు.. దీంతో లక్ష్మీ సాగర్ గ్రామానికి చెందిన జాలర్లు వారిని సురక్షితంగా తెప్పలపై బయటికి తీసుకొచ్చారు...

# అబద్ధాల మూల్యం తప్పుడు సమాచారం యొక్క ప్రభావం

సమాచారం ఒక క్లిక్ వేగంతో ప్రయాణించే యుగంలో, తప్పుడు సమాచారం యొక్క వ్యాప్తి ప్రపంచ సంక్షోభంగా మారింది తారుమారు చేసిన చిత్రాల నుండి కల్పిత వార్తా కథనాలు మరియు కుట్ర సిద్ధాంతాల వరకు, తప్పుడు సమాచారం యొక్క వ్యాప్తి ప్రజల విశ్వాసాన్ని బలహీనపరుస్తుంది, జీవితాలను అపాయం చేస్తుంది మరియు సమాజాలను అస్థిరపరుస్తుంది. ఈ వేగవంతమైన ప్రసారం దాని ప్రభావాన్ని పెంచుతుంది మరియు దిద్దుబాటు పనిని క్లిష్టతరం చేస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలలో తప్పుడు కథనాలు ప్రజాస్వామ్య ఫలితాలను చట్టవిరుద్ధం చేయడానికి, హింసను ప్రేరేపించడానికి మరియు నిరంకుశ పాలనలలో ఉపయోగించ ˇబడు తున్నాయి, అసమ్మతిని అణిచివేసేందుకు మరియు ప్రజల అవగాహనను నియంత్రించడానికి ప్రభుత్వాలు తరచుగా ఆయుధాలను కలిగి ఉంటాయి,సత్యాన్ని ప్రాణాంతకంగా మారుస్తాయి. తప్పుడు సమాచారం వివిధ మూలాల నుండి ఉద్భవించవచ్చు. కొన్నిసార్లు, ఇది అజ్ఞానం లేదా తప్పుగా అర్థం చేసుకోవడం వల్ల వస్తుంది. అయినప్పటికీ, ఇందులో ఎక్కువ భాగం ఉద్దేశపూర్వకంగా, రూపొందించబడినవి మరియు నిర్దిష్ట ఉద్దేశాలతో వ్యాప్తి చెందుతాయి. ప్రజాభిప్రాయాన్ని మార్చేందుకు లేదా ప్రత్యర్థులను కించపరిచేందుకు రాజకీయ నటులు తప్పుడు సమాచారాన్ని ఉపయోగించవచ్చు. ఇతర దేశాలను అస్థిరపరిచేందుకు విదేశీ సంస్థలు అబద్ధాలను వ్యాప్తి చేయవచ్చు. ప్రభావశీలులు మరియు నకిలీ నిపుణులతో సహా అవకాశవాదులు కీర్తి, ప్రభావం లేదా ఆర్థిక లాభం కోసం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయవచ్చు. ప్రేరణలు మారుతూ ఉంటాయి, కానీ తప్పుడు సమాచారం వాస్తవికతను వక్రీకరిస్తుంది, జీవితాన్ని దెబ్బతీస్తుంది మరియు ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది కాబట్టి ఫలితాలు స్థిరంగా ఉంటాయి.

ఏప్రిల్ 22న పహల్గాం దాడి తర్వాత ముస్లింలు మరియు కాశ్మీరీ నివాసితులపై ప్రతీకార దాడులుగా అనేక సంఘటనలు జరుగుతున్నాయని తప్పుడు సమాచారం ఇంటర్నెట్‌ను అడ్డుకోవడంతో ఒక దేశంగా భారతదేశం కూడా ఈ సమస్యను ఎదుర్కొంది. బహుళ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, వార్తా సంస్థలు, సంస్థలు మరియు ప్రభావశీలులు దేశవ్యాప్తంగా ఒక నిర్దిష్ట సమాజంపై దాడికి సంబంధించిన తప్పుడు వార్తలను వ్యాప్తి చేశారు మరియు మన దేశం యొక్క ప్రతికూల చిత్రాన్ని చిత్రీకరించారు. ఈ సంఘటనలను బహుళ ఛానెల్‌ల ద్వారా తనిఖీ చేస్తున్నప్పుడు, వాటిలో ఎక్కువ భాగం అబద్ధం లేదా అవాస్తవమని తేలింది. అనేక సంఘటనలు వ్యక్తిగత శత్రుత్వం మరియు నేరపూరిత స్వభావంతో ముడిపడి ఉన్నాయి, ఇటీవలి ఉగ్రవాద దాడితో ఎటువంటి సంబంధం లేదు.

స్వేచ్ఛా ప్రసంగం మరియు హానికరమైన తప్పుడు సమాచారం మధ్య రేఖ సన్నగా ఉండవచ్చు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వ్యక్తులు మరియు సంస్థలు బహిరంగంగా ఖండించబడాలి, ప్రత్యేకించి వారి చర్యలు హానికరమైన పరిణామాలను కలిగి ఉన్నప్పుడు. ప్రభుత్వం మరియు న్యాయ వ్యవస్థ కూడా ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారాన్ని జరిమానా విధించే ప్రయత్నాలకు మద్దతునిస్తుంది, ప్రత్యేకించి అది ప్రజా భద్రతకు లేదా జాతీయ భద్రతకు ప్రమాదం కలిగిస్తుంది. ఏది ఏమైనప్పటికీ, ఇది జాగ్రత్తగా చేయాలి, ప్రవర్తనను లక్ష్యంగా చేసుకుని, ఆ వ్యక్తీకరణ హానిని కలిగిస్తుంది తప్ప, వ్యక్తీకరించే హక్కును కాదు. వాస్తవాలను వక్రీకరించడం కేవలం విఘాతం కాకుండా ప్రజాస్వామ్యానికి, సామాజిక ఐక్యతకు ముప్పు. తప్పుడు క్లెయిమ్‌లను తొలగించడం ముఖ్యం అయితే, నిజమైన పురోగతికి వాటిని శాశ్వతం చేసే వ్యక్తులు మరియు వ్యవస్థలను ఎదుర్కోవడం అవసరం. తప్పుడు సమాచారం యొక్క నేరస్థులను ఖండించడం ద్వారా, మేము సత్యాన్ని రక్షించడంలో ఒక గీతను గీస్తాము. అలా చేయడం ద్వారా, మేము వాస్తవాలను మాత్రమే కాకుండా వాటిపై ఆధారపడిన విలువలను సమర్థిస్తాము.

ఇన్షా వార్సీ

## పరకామణి చోరీకి సంబంధించి సిఐడి టీమ్ విచారణ

తిరుపతి హైకోర్టు అదేశాలతో పరకామణి కేసు విచారణ సిఐడి మొదలుపెట్టింది. సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో విచారణ జరుగుతోంది. తిరుమల శ్రీవారి ఆలయ పరకామణిని సీఐడీ బృందం పరిశీలించింది. పరకామణి చోరీ కేసు నమోదైన తిరుమల వన్టౌన్ పీఎస్లో రికార్డులను పరిశీలించింది. 2023 మార్చిలో తిరుమల శ్రీవారి ఆలయ పరకామణిలో చోరీ జరిగిన విషయం తెలిసిందే. 920 డాలర్లు చోరీ చేస్తూ టీటీడీ ఉద్యోగి రవికుమార్ పట్టుబడ్డాడు. చోరీ ఘటనలో టీటీడీ పూర్తిస్థాయి విచారణ నిర్వహించలేదంటూ హైకోర్టులో పిల్ దాఖలయింది. లోక్‌అదాలత్లో రాజీ కుదుర్చుకుని అప్పటి పాలకవర్గం కేసు మూసివేసిందని ఆరోపణలు వచ్చాయి. లోక్‌అదాలత్లో రాజీ తర్వాత రూ.14 కోట్ల విలువైన ఆస్తులను రవికుమార్ టీటీడీకి విరాళంగా ఇచ్చారు. కోర్టు అదేశాలతో పరకామణి కేసు విచారణ సిఐడి మొదలుపెట్టింది.

సీఐడీ అడిషనల్ డిజి రవి శంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు తిరుమల తిరుపతి రావడం జరిగింది. డీజీపీ సీఐడీకి ఇచ్చిన ఆదేశాలకు విచారణ చేపడుతున్నాం. టీటీడీ బోర్డు రిజల్యూషన్స్, పర్కామణి కేసుకి సంబంధించిన బోర్డు రిజల్యూషన్స్ స్వాధీనం చేసుకున్నాం.లోక్ అదాలత్లో కాంప్రమైజ్ చేసిన దానికి సంబంధించిన ప్రొసీడింగ్స్, కోర్టులో సబ్మిట్ చేసిన డాక్యుమెంట్స్ స్వాధీనం చేసుకున్నాం. తిరుమలలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఉన్న సీడీ ఫైల్, సంబంధిత రికార్డ్స్ అన్నిటినీ సీజ్ చేసి హైకోర్టులో అప్పజెప్పాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పర్కామణి రిలేటెడ్ డాక్యుమెంట్స్, సీసీటీవీ, ప్రొసీడింగ్స్, ఇప్పటిదాకా జరిగిన దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ అన్నిటినీ సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు.




## పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**పత్తి పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులు ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పత్తి, సోయాబీన్, మొక్కజొన్న పంటల కొనుగోలు ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పత్తి కొనుగోలు ప్రక్రియను నిర్ణీత సమయానికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కొనుగోళ్లకు సంబంధించి ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ కోసం 'కపాస్ కిసాన్ యాప్' వినియోగించాలని తెలిపారు. రైతులకు ఈ యాప్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఏవోలు, ఎఈవోలు రైతులకు ఈ యాప్ వినియోగ విధానాన్ని వివరించాలన్నారు. రైతులు పత్తి కొనుగోలు సంబంధిత సేవల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-599-5779 లేదా వాట్సప్ నంబర్ 8897281111 ను సంప్రదించి సమాచారం పొందవచ్చని వివరించారు. రైతుల పంటకు ఖచ్చితంగా మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తేమ శాతం విషయంలో రైతులు నష్టపోకుండా వారికి పూర్తి వివరాలు ముందుగానే తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిన్నింగ్ మిల్లులలో అవసరమైన అన్ని వసతులు ఉండేలా చూడాలని, ముఖ్యంగా అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వే బ్రిడ్జీలకు నిర్ణీత గడువులోపే స్టాంపింగ్ చేయించుకోవాలని సూచించారు. రైతులు పంటలు అమ్మిన వెంటనే వారికి నిర్ణీత గడువులోపు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, మొక్కజొన్న, సోయాబీన్ కొనుగోళ్లలో కూడా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు తమ పంటను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించవద్దని సూచించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు సంబంధించిన 'కపాస్ కిసాన్' యాప్ గోడప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మార్కెటింగ్ అధికారి గజానంద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, మార్క్‌ఫెడ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు భీమ్ రెడ్డి, అబ్దుల్ హాదీ, రైతులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు ధీటుగా విద్యా బోధన. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రైవేటు బడులకు ధీటుగా నాణ్యమైన విద్యాబోధన అందుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

మంగళవారం నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. తరగతి గదులను పరిశీలిస్తూ విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. విద్యార్థులు యూనిఫార్మ్‌లు, నోటుబుక్లు, పాఠ్యపుస్తకాలు అందుకున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఉపాధ్యాయుల దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన సిలబస్‌పై సమీక్ష చేశారు. సామాన్య శాస్త్ర పాఠానికి సంబంధించిన పటాలను బోర్డుపై గీయించి, విద్యార్థుల అవగాహన స్థాయిని అంచనా వేశారు.



బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని సూచించారు. పరీక్షలపై భయపడకుండా స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.



పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో కీలక మలుపని, క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత స్థానాలను సాధించవచ్చు అని కలెక్టర్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. విద్యార్థుల హాజరు శాతం, సిలబస్ పురోగతి, బోధన నాణ్యతపై వివరాలు కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూర్తి హాజరు నమోదు కావాలని ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక ప్రణాళికలతో వారిని మెరుగుపరచాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా చూడాలని అన్నారు. సిలబస్‌ను నిర్ణీత సమయంలో పూర్తి చేయడంతో పాటు, పునరావృత పరీక్షల ద్వారా విద్యార్థుల సామర్థ్యాన్ని అంచనా వేయాలని సూచించారు.

అనంతరం పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థిని ప్లక్ష్య స్వయంగా వేసిన కలెక్టర్ చిత్రపటాన్ని అందించగా, ఆమె ప్రతిభను కలెక్టర్ అభినందించారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. భోజన్న, మండల ప్రత్యేక అధికారి అంజి ప్రసాద్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ పుష్పలత, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్

## 15 వ తేది బుధవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నామినేషన్

## 30వ తేది ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్



**హైదరాబాద్ అక్టోబర్ 14 ప్రజాబలం ప్రతినిధి:**: హైదరాబాద్ జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది.15 వ తేది బుధవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నామినేషన్ స్వీకరణ అదే తేది పరిశీలన ,ఉపసంహరణ, అభ్యర్థుల ఫైనల్ జాబితా విడుదల కానుంది. 30వ తేది ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ జరుపనున్నట్లు ఎన్నికల అధికారి టి. రాజశేఖర్ తెలిపారు.తేది 15.10.2025 బుధవారం రోజున ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నామినేషన్ పత్రాలు ఇచ్చుట,నామినేషన్ స్వీకరణ: తేదీ 15.10.2025 బుధవారం రోజున ఉదయం 11గంటల నుండి 11.30 గంటల వరకు, నామినేషన్ల పరిశీలన: తేదీ 15.10.2025 బుధవారం రోజున ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, నామినేషన్ల ఉపసంహరణ : తేదీ 15.10.2025 బుధవారం రోజున ఉదయం 12 గంటల నుండి 12.30 గంటల వరకు తదుపరి అభ్యర్థుల ఫైనల్ జాబితా,పోలింగ్ తేదీ : 30.10.2025 ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగనుంది.పై అన్ని కార్యక్రమాలు ఎస్వీఎం గ్రాండ్ , రామంతపూర్ హైదరాబాద్ నందు నిర్వహించంన్ ఉన్నారు.

ఎన్నికల నియమావళి:

1. హైదరాబాద్ జిల్లా కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి,కోశాధికారి పదవులకు ఎన్నికలు నిర్వహించబడును
2. నామినేషన్ వేసే అభ్యర్థులు హైదరాబాద్ జిల్లాలో డ్రగ్ లైసెన్స్ (Form 20,21, Form 20B,21B ఏదైనా) ఉండి ప్రోప్రైటర్ గా గాని పార్టనర్ గా గాని పేరు కలిగి ఉండవలెను. 36 నెలలు పూర్తి కావలయును. ఓటర్ లిస్టులో పేరు నమోదు చేసుకొని ఉండవలెను. డ్రగ్ లైసెన్స్ వ్యాలిడిటీలో ఉండవలెను. ఒక అభ్యర్థి పేరున ఏదైనా ఒక పోస్ట్ మాత్రమే నామినేషన్ స్వీకరించబడును.
3. అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారి పదవులకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పేపర్స్ కొరకు రూ. 1000/- నామినేషన్ ఫీజుగా చెల్లించి రసీదు పొంది నామినేషన్ పేపర్స్ తీసుకొనవలెను. ఇట్టి నామినేషన్ ఫీజు తిరిగి ఇవ్వబడదు.
4. నామినేషన్ పేపర్స్ పొందే అభ్యర్థులు పైన పేర్కొన్న నియమ నిబంధనలు మరియు జిల్లా అసోసియేషన్ తీర్మాన నిబంధనలు పాటించవలెను. నిబంధనలు పాటించిన అభ్యర్థులకు మాత్రమే నామినేషన్ పత్రాలు ఇవ్వబడును మరియు స్వీకరించబడును
5. ఎన్నికల అధికారి మరియు నామినేషన్ స్వీకరించువారు టి. రాజశేఖర్ గారు, సెల్: 9177771832 మరియు వీరి సిబ్బంది, టీటీసీడీఏ పరిశీలకులు గా వ్యవహరిస్తారు.

# రవీందర్ యాదవ్ ను సత్కరించిన మల్లిబాబు యాదవ్ సింహాద్రి యాదవ్



**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజాబలం)** అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ను ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ హైదరాబాదులోని నాగోల్ శుభం కన్వెన్షన్ హాల్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ ను జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగి రాజ్యాలేలిన యాదవ కులం నేడు ఎవరికి వారే యమునా తీరిగా ఉండటం వలన ఐక్యత లోపించడం వలన యాదవులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందలేకపోతున్నామని తెలిపారు తెలంగాణలో బీసీలలో అతిపెద్ద కులమైన యాదవ కులానికి రాజకీయంగా ప్రాధాన్యత లేకుండా పోయిందని, ఇంకా అలాంటి అవకాశవాద రాజకీయాలకు ఆస్కారం ఇవ్వకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయాలు పార్టీలు వర్గాలకు అతీతంగా మన యాదవులను



గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని, దానికి గాను ఈనెల 17 వ తారీఖున జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ కు హైదరాబాదులో దాదాపు రెండు లక్షల మంది పాల్గొంటున్నారని, అ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుండి భారీ ఎత్తున యాదవులు తరలిరావాలని కోరారు. ఎన్నికల అనంతరం ఎంతో చైతన్యము గల ఖమ్మం జిల్లాకు తప్పకుండా వస్తానని నవీన్ యాదవ్ చింతల రవీందర్ యాదవ్ తెలిపారని మల్లి బాబు యాదవ్ తెలిపారు ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు మొరిమేకల కోటయ్య, రాజు యాదవ్, తుప్పాతి రవి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మరియు మాజీ సర్పంచ్ పై దాడి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 14 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** మద్యం మత్తులో ఇద్దరూ యువకులు వీరాంగం సృష్టించారు, సోమవారం సాయంత్రం, మెదక్ జిల్లా టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప, ఆయన సతీమణి టేక్మాల్ మాజీ సర్పంచి వరలక్ష్మిలు, సంగారెడ్డి నుంచి జోగిపేట వైపు కారులో వస్తుండగా, అల్మాయపేట వద్ద 161,వ జాతీయ రహదారి పైకి రాగానే, అందోల్,గ్రామానికి చెందిన కటికే జాఫర్, షాహిద్ లు, బైకును కారుకు అడ్డంగా పెట్టారు, బూతు మాటలు తిడుతూ కారు నడుపుతున్న, భక్తుల వీరప్పను, బయటకు లాగి, విచక్షణారహితంగా దాడి చేసి, పిడి గుద్దులు గుద్దుతూ, చొక్కాను చించేశారు, మరో వ్యక్తి కారు డ్రైవింగ్ సీట్లో కూర్చొని, కారులోనే ఉన్న మాజీ సర్పంచ్ వరలక్ష్మి మెడలో ఉన్న బంగారు నగలను, లాక్కునే ప్రయత్నం చేస్తుండగా, ఆమె వారించింది, ఈ క్రమంలో ఆమెపై కూడా దాడికి పాల్పడ్డారు, అటువైపుగా వెళ్తున్న వారు ఇద్దరు యువకులను అడ్డుకునే ప్రయత్నం చేస్తుండగా, వారిపై కూడా దాడి చేసే ప్రయత్నం చేశారు, వీరప్ప వెంటనే, అతని భార్య వరలక్ష్మితో, అక్కడి నుంచి కారులో జోగిపేటకు చేరుకుని, పోలీసులకు ఫిర్యాదు చేశారు, వెంటనే స్పందించిన పోలీసులు, సంఘటన స్థలానికి చేరుకుని, మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులను, అదుపులోకి తీసుకున్నారు, విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ కు చేరుకుని, ఆయనను పరామర్శించారు, మద్యం మత్తులో ఉన్న కటికేజాఫర్, షాహిద్ లను, అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు జోగిపేట ఎస్సై,పాండు, తెలిపారు. దాడిని ఖండించిన అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప,ఆయన సతీమణి టేక్మాల్, మాజీ సర్పంచ్ వరలక్ష్మిలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు, వీరప్ప కు ఫోన్ చేసి, దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకుని పరామర్శించారు, ప్రతిరోజు వందల సంఖ్యలో వాహనాలు తిరిగే జాతీయ రహదారిపై, దాడి జరిగితే, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే వారి పరిస్థితి ఏమిటని ఆయన అన్నారు, పోలీసులు పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.....

## జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 :** మంచిర్యాల జిల్లాలో జాతీయ రహదారి విస్తరణ ప్రక్రియ వేగవంతం చేయాలని,ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి జాతీయ రహదారి విస్తరణలో ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ప్రభావిత గ్రామాలలో అవార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేసి,ఆర్బిట్రేషన్ సంబంధిత రికార్డులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞ విద్యార్థుల యోగాసన ప్రజ్ఞ లో పతకాల పంట




**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్14 (ప్రజాబలం)** ఖమ్మం పట్టణం వీడీవోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు యోగాసన పోటీల్లో అద్భుతమైన ప్రదర్శనతో పతకాల పంట పండించారు రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో అండర్-8 విభాగంలో పాల్గొన్న ఈ చిన్నారులు స్వర్ణ మరియు రజత పతకాలను కైవసం చేసుకుని పాఠశాలకు ఖమ్మం జిల్లాకు గొప్ప కీర్తిని తెచ్చారు ఆది యోగా పరమేశ్వరా యోగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 12, 2025 ఆదివారం రోజున హైదరాబాద్‌లోని మణికొండలో గల భాష్యం బ్లూమ్స్ స్కూల్ వేదికగా ఈ రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి వచ్చిన ప్రతిభావంతులైన విద్యార్థులతో పోటీపడి సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు తమ యోగాసనాలలో పరిపూర్ణత ఏకాగ్రత మరియు సమన్వయాన్ని ప్రదర్శించారు ఈ సందర్భంగా సర్వజ్ఞ పాఠశాల ఛైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం కాదని అది మనస్సు శరీరం మరియు ఆత్మల సంపూర్ణ సమన్వయానికి నిదర్శనమని ఈ చిన్నారులు తమ విజయంతో నిరూపించారు మా విద్యార్థులు చిన్న వయస్సులోనే యోగాలో ఇంతటి గొప్ప నైపుణ్యాన్ని ప్రదర్శించడం గర్వకారణం ఈ విజయం కేవలం పతకాల రూపంలోనే కాదు క్రమశిక్షణ ఏకాగ్రత మరియు అంకితభావానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాము అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ నీలిమ మాట్లాడుతూ యోగా అంటే శారీరక విన్యాసం మాత్రమే కాదు అది మన మనస్సును శరీరాన్ని ఒక తాటిపై నడిపించే ఒక అద్భుతమైన విద్య అని వివరించారు అనంతరం వారికి శిక్షణ ఇచ్చిన యోగా గురువును నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినంధనలు తెలియజేశారు భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మా విద్యార్థులు పతకాలు సాధించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి పతకాలు సాధించిన ఈ చిన్నారులను పాఠశాల ఛైర్మన్ మరియు ప్రిన్సిపాల్స్ ఘనంగా అభినందించారు

## అక్రమ ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు

## టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 :** జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టి.జి.ఎం.డి.సి. మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల ప్రాజెక్టు అధికారి పి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఇసుక మాఫియా కొనసాగుతుందని, అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న అవాస్తవ కథనాలలో ఎలాంటి నిజం లేదని తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో ఇసుక అక్రమ రవాణా జరగకుండా విస్తృత తనిఖీలు చేపట్టడంతో పాటు సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇసుక రవాణా పారదర్శకంగా లబ్ధిదారులకు అందుతుందని,ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు.అసంబద్ధమైన,అవాస్తవ ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు నివాసంలో

## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి గంగుల,ఎమ్మెల్యేలు కాలేరు,చిరుమళ్ల రాకేష్ ,ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యే పెద్ది తదితర నాయకులతో సమావేశం



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** 14/10/2025 జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్,పాడి కౌశిక్ రెడ్డి,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తదితర సీనియర్ నాయకులు సమావేశమయ్యారు.బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసంలో మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఈ సమావేశంలో బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చడమే లక్ష్యంగా, ధ్యేయంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. నియోజకవర్గంలోని వెంకటగిరి, [illegible] గూడ,కృష్ణానగర్,మారుతీనగర్,యూసఫ్ గూడ పోలీస్ క్వార్టర్స్ ఆ చుట్టుపక్కల ప్రాంతాలలోని 96 పోలింగ్ స్టేషన్స్ పరిధిలో ప్రచార బాధ్యతలను చేపట్టి వీరు ముందుకు సాగుతున్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధి, విజయవంతంగా అమలైన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుపోవాల్సిన అవసరం ఉందని సమావేశంలో నిర్ణయించారు.కాంగ్రెస్ సర్కార్ తప్పిదాలు,ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలకు పడిన బకాయిల గురించి ఓటర్లకు వివరించాలని నాయకులు అభిప్రాయపడ్డారు.దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని,డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో ఆయన చూపిన శ్రద్ధను,పేదల సంక్షేమానికి పాటుపడిన తీరును ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటేసి ఘన విజయం చేకూర్చాల్సిందిగా కోరుదామని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశానికి పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తి రాకేష్,కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, లక్ష్మణ్ రావు,శుభప్రద్ పటేల్,ఆశీస్ కుమార్ యాదవ్, గోసుల శ్రీనివాస్ యాదవ్,చల్లా హరిశంకర్,విజయ్ కుమార్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ను వీడీన ఆలీ మస్కతి

## భారత రాష్ట్ర సమితిలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలీ మస్కతి, టిడిపి సీనియర్ మహిళా నేత షకీలా రెడ్డి



**జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి:** అక్టోబర్ 14, 2025
తెలంగాణలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీకి నేడు బలం మరింత పెరిగింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అలీ మస్కతి మరియు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మాజీ సీనియర్ మహిళా నేత శ్రీమతి షకీలా రెడ్డి ఈ రోజు అధికారికంగా బీఆర్ఎస్‌లో చేరారు. నంది నగర్‌లోని తమ నివాసంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు (కేటీఆర్) వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

***<u>అలీ మస్కతి (కాంగ్రెస్ సీనియర్ నాయకుడు) వ్యాఖ్యలు</u>***

అలీ మస్కతి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఒక సెక్యులర్ పార్టీ అని, అందుకే శ్రీ కేటీఆర్ ఆధ్వర్యంలో తాను పార్టీలో చేరినట్లు తెలిపారు.
"ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ కాదు. శ్రీ కేసీఆర్ పాలనలో ముస్లిం మైనారిటీల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు ఏమీ చేయలేదు. కేసీఆర్ నిజమైన సెక్యులర్ నాయకుడు, ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు" అని మస్కతి కాంగ్రెస్ పార్టీ వైఖరిపై విమర్శలు గుప్పించారు.



***<u>షకీలా రెడ్డి (టీడీపీ మాజీ నాయకురాలు) వ్యాఖ్యలు</u>***

పార్టీలో చేరిన సందర్భంగా షకీలా రెడ్డి మాట్లాడుతూ, తాను టీడీపీ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. "మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ ఆధ్వర్యంలో పనిచేయడానికి నేను బీఆర్ఎస్‌లో చేరడం జరిగింది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి తప్ప, ఇప్పుడు అధికారంలో ఉన్నవారు కొత్తగా చేసిందేమీ లేదు. ప్రజలు మళ్లీ శ్రీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో కేసీఆర్ పాలన మళ్లీ రాష్ట్రంలో తీసుకురావడం కోసం మేము కృషి చేస్తాం." అని ఆమె ఉద్ఘాటించారు.
ముఖ్యంగా, రాబోయే జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం తాను అంకితభావంతో పనిచేస్తానని, ఆ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కచ్చితంగా గెలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

***<u>యువ నాయకుడు రోహిత్ శర్మ</u>***

అదే విధంగా, యువ నాయకులు రోహిత్ శర్మ కూడా కేటీఆర్ నాయకత్వాన్ని మెచ్చి బీఆర్ఎస్‌లో చేరారు. "నేను కేటీఆర్ కి వీరాభిమానిని. యువతకు ఆదర్శంగా నిలిచే కేటీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి ఇవాళ పార్టీలో చేరాను" అని రోహిత్ శర్మ పేర్కొన్నారు. నాయకుల చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, వారి సేవలు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతాయని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు

# పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన ప్రారంభించిన నేపథ్య గాయని గాయత్రీ వేదాంతం

బంజారా హిల్స్‌లోని లేబుల్స్ పాప్-అప్ స్పేస్ లో ఏర్పాటైన డి సన్స్ పటోలా ఆర్ట్స్ వస్త్ర ప్రదర్శన టాలీవుడ్ సినీ నేపథ్య గాయని గాయత్రీ వేదాంతం ప్రారంభించారు. "విభిన్నమైన పటోలా ఆర్ట్ చీరలు, పటోలా హ్యాండ్లూమ్, సిల్క్ వస్త్రో త్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమని ఆమె అన్నారు. నేరుగా వీవర్ నుండి వినియోగదారునికి అందించేందుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని గాయత్రీ వేదాంతం కోరారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ నిర్వాహకులు భవిన్ మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో ప్రత్యేక కలెక్షన్స్ వేదికగా పటా న్ పటోలా, బంధనీ, బనారసీ, కాశ్మీరి, మహేశ్వరీ, కంచిపురం, గద్వాల్, లక్నోవీ, అజ్రక్ చీరలు, సూట్లు, కుర్తీలు, డ్రస్ మెటీరియల్, బెడ్‌షీట్లు, ఆభరణాలు అందుబాటులో ఉంచామని వివరించారు. నేత కార్మికులను ప్రోత్సహించడం తో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యం అని ఆయన తెలిపారు

# కాంగ్రెస్ పాలనలో కుప్పకూలుతున్న తెలంగాణ ఆర్థిక వ్యవస్థ?

## మూడు నెలలు నెగిటివ్ ద్రవ్యోల్బణం పాలన వైఫల్యానికి నిదర్శనం
## అనాలోచిత విధానాలు.., ఆర్థిక నిర్వహణలో రేవంతు సర్కారు ఫెయిల్
## రాష్ట్రం తిరోగమనం వైపు పయనిస్తున్నదంటూ మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన



కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలే దిశగా పయణిస్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు, ఆర్థిక నిర్వహణలో ఘోర వైఫల్యం వల్ల రాష్ట్రానికి ఈ దుస్థితి వచ్చిందన్నారు.
భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం 1.54శాతంగా నమోదైతే, తెలంగాణలో నెగిటివ్ ద్రవ్యోల్బణం నమోదు అవుతుండటం మందగించిన ఆర్థిక పతనానికి సంకేతంగా నిలుస్తున్నదన్నారు.
జూన్: -0.93%, జులై: -0.44%, సెప్టెంబర్: -0.15% లలో వరుసగా నాలుగు నెలల్లో మూడు నెలలు డిఫ్లేషన్ నమోదు కావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రుణాత్మక ద్రవ్యోల్బణం మూడు సార్లు నమోదు కావడం ఇదే మొదటి సారి అన్నారు.
బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో సాధారణంగా వినియోగం పెరిగి, పాజిటివ్ ద్రవ్యోల్బణం అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని, కానీ, నెగిటివ్ ద్రవ్యోల్బణం నమోదు కావడం రాష్ట్ర ఆర్థిక విధానాల ఫెయిల్యూర్ అన్నారు.
కేసీఆర్ పాలనలో అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ, రేవంతు రెడ్డి దుర్మార్గ పాలన, ఆర్థిక అరాచకత్వం వల్ల రాష్ట్రం ఆర్థిక తిరోగమనం వైపు పయనిస్తున్నదని మండి పడ్డారు.
రేవంతు రెడ్డి ఇప్పటికైనా బుల్డోజర్ విధానాలు, ప్రతీకార రాజకీయాలు మానుకొని నీపాలనలో నానాటికి చతికిల పడిపోతున్న రాష్ట్ర ఆర్థిక వృద్ధి మీద దృష్టి సారించు.

# ఎంపీ వద్దిరాజు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాలినడకన ఎన్నికల ప్రచారం



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాలినడకన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎంపీ రవిచంద్ర కు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావు యూసఫ్ గూడ డివిజన్ బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్య కార్యకర్తలతో సమావేశమై వారికి దిశానిర్దేశం చేసిన విషయం తెలిసిందే.శివమ్మ పాపిరెడ్డి హిల్స్ మైదానంలో సోమవారం జరిగిన పార్టీ సభకు ఎంపీ రవిచంద్ర నాయకత్వాన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఎంపీ రవిచంద్ర మంగళవారం ఉదయం యూసఫ్ గూడ డివిజన్ ప్రగతినగర్ నందు కొలువైన వరసిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కాలినడకన ఎన్నికల ప్రచారం జరిపారు. ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుస్తె శ్రీకాంత్,ఆశీస్ కుమార్ యాదవ్,వాసాల వెంకటేష్,పర్వతం సతీష్,కోట్ల వినోద్ కుమార్,మంజుల, భాగ్యలక్ష్మీ,విమల తదితరులు తన వెంట రాగా గులాబీ కండువాలు మెడలో వేసుకుని ప్రగతినగర్, లక్ష్మీనరసింహా నగర్,యూసఫ్ గూడ చెక్ పోస్ట్ తదితర చోట్ల పలు వీధుల్లో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు,ప్రజలకు రావలసిన బకాయిలను వివరిస్తూ కార్డులు పంపిణీ చేశారు.గృహిణులు, వ్యాపారస్తులు, మైనారిటీలు, యువకులు, మెకానిక్స్,వృద్ధులను ఎంపీ రవిచంద్ర తదితర నాయకులు కలిసి సర్కారు వైఫల్యాలను వివరిస్తూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేయ్యాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి","కారు గుర్తుకే మన ఓటు","బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మకే మన ఓటు అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.



# విద్యార్థులు మొబైల్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దు ఏ ఎస్సై అన్వర్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 14 :** విద్యార్థులు మీయొక్క మొబైల్లో వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని స్థానిక ఏ ఎస్సై అన్వర్ విద్యార్థులకు సూచించారు.లక్షెట్టిపెట పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల,కళాశాల విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి కాలం లో ప్రతి ఒకరి ఇంట్లో స్మార్ట్ మొబైల్స్ ఉండడం సహజమేనని ఆ ఫోన్లో ఆధార్ కార్డు,బ్యాంకు ఖాతా నెంబర్లు,తదితర ముఖ్యమైన విషయాలన్నీ అందులో ఫీడ్ చేస్తారని, అందువల్ల సైబర్ మోసగాళ్లు పలు రకాల లింకులను పంపించడం జరుగుతుందని అన్నారు.మీయొక్క తల్లిదండ్రులు సరిగ్గా విద్య రానివారైతే అలాంటి లింకులు ఓపెన్ చేసినట్లయితే డబ్బులు అన్ని దోచేసుకుంటారని తెలిపారు.మీరు చదువుకున్నారు కాబట్టి మీ తల్లిదండ్రులకు ఇట్టి విషయాన్ని క్లుప్తంగా వివరించాలని తెలిపారు.అంతేకాకుండా విద్యార్థులు ఫోన్లో, ఫ్రీ ఫైర్,తదితర యాప్ లు ఉంటాయని,వచ్చే క్రీడలతో పాటు పలు రకాల యాప్ లు ఉంటాయని ఓపెన్ చేసి ఆడినట్లయితే వాటి ద్వారా కూడా డబ్బులు మోసపోయే అవకాశం ఉందన్నారు.ఈ నేపథ్యంలో ఎవరు కూడా తెలియని మెసేజ్లు కానీ లింకులు గానీ వచ్చినట్లయితే వాటిని ఓపెన్ చేయవద్దని కోరారు.విద్య నేర్చుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి కానీ డ్రగ్స్ గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు కావద్దని అన్నారు.అనంతరం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సిహెచ్ మంగ,ఏటీపీ తిరుమల్,పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు .

# నరేంద్ర మోడీకి మల్లు రవి లేఖ...




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఇటీవలి కలతపెట్టే సంఘటనల నేపథ్యంలో దళిత వర్గాలను రక్షించడాని కి మరియు వారికి విశ్వాసం కల్పించాలని కోరుతూ మల్లు రవి లేఖ..

ఇటీవల దేశాన్ని కదిలించిన దురదృష్టకర సంఘటనలు, ముఖ్యంగా షెడ్యూల్డ్ కుల వర్గానికి చెందిన యువ IPS అధికారి విషాదకరమైన ఆత్మహత్య మరియు సుప్రీంకోర్టు ఓపెన్ హాల్‌లో SC వర్గానికి చెందిన గౌరవనీయులైన భారత ప్రధాన న్యాయమూర్తిని లక్ష్యంగా చేసుకుని షూ దాడి సంఘటనపై నేను తీవ్ర బాధ మరియు ఆందోళనతో ఈ లేఖ వ్రాస్తున్నాను.

ఈ సంఘటనలు, స్వభావంలో భిన్నంగా ఉన్నప్పటికీ, అణగారిన వర్గాలలోని అన్ని వర్గాలలో, ముఖ్యంగా సమానత్వం, గౌరవం మరియు న్యాయం యొక్క రాజ్యాంగ విలువలను చాలా కాలంగా విశ్వసిస్తున్న దళితులలో పెరుగుతున్న ఆందోళన, బాధ మరియు నిరాశను ప్రతిబింబిస్తాయి.

ఒక ఆశావహ దళిత ఐపీఎస్ అధికారి మరణం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది, వ్యవస్థాగత సున్నితత్వం, రక్షణ మరియు వ్యవస్థలోని సమగ్రత గురించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. సామాజిక లేదా సంస్థాగత ఒత్తిళ్ల నుండి ఉత్పన్నమయ్యే వివక్ష మరియు మానసిక క్షోభ నుండి దళిత అధికారులు, ఉద్యోగులు మరియు పౌరులను రక్షించాల్సిన తక్షణ అవసరాన్ని ఇటువంటి విషాదాలు నొక్కి చెబుతున్నాయి.

ఈ నేపథ్యంలో, గౌరవనీయ ప్రధానమంత్రి మరియు గౌరవనీయ హోంమంత్రిని నేను ఇలా కోరుతున్నాను:

1. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు మరియు సీజేఐ సంఘటనకు కారణమైన బాధ్యతాయుతమైన అధికారులపై చర్య తీసుకోండి.
2. మానసిక ఆరోగ్య మద్దతు, ఫిర్యాదుల పరిష్కారం మరియు అణగారిన నేపథ్యాల నుండి వచ్చిన అధికారులకు రక్షణ కల్పించడానికి సంస్థాగత యంత్రాంగాలను సమీక్షించండి.
3. సివిల్ సర్వీసులలో దళితులు ఎదుర్కొంటున్న వ్యవస్థాగత సవాళ్లను గుర్తించడానికి మరియు పరిష్కార చర్యలను సూచించడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయండి.
4. దళితులలో విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి జాతీయ స్థాయిలో చొరవను ప్రారంభించడం ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, గౌరవం మరియు న్యాయం పట్ల ప్రభుత్వ నిబద్ధతను పునరుద్ఘాటించండి.

కులం లేదా నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి పౌరుడికి సమాన గౌరవం మరియు అవకాశం ఉందనే నమ్మకం నుండి భారతదేశ ప్రజాస్వామ్యం బలాన్ని పొందుతుంది. ఈ నమ్మకాన్ని కాపాడుకోవడానికి మరియు న్యాయం మరియు న్యాయం కోసం రాష్ట్రం వైపు ఇప్పటికీ ఎదురుచూస్తున్న లక్షలాది మందికి ఆశను కలిగించడానికి మనం త్వరగా చర్య తీసుకోవడం చాలా అవసరం. ఈ సంఘటనలు మరింత సమగ్రమైన మరియు కరుణామయమైన పాలనా చట్రాన్ని నిర్మించడంలో ఒక మలుపుగా ఉపయోగపడేలా చూసుకోవడానికి మీ దయగల జోక్యం కోసం నేను అభ్యర్థిస్తున్నాను..

# 15 వేలకు పైగా గుంతలు పూడ్చివేత

## ఇప్పటి వరకూ 17 వేల గుంతలు ఉన్నట్లు గుర్తించగా వచ్చే 5 రోజుల్లోగా గుంతలు 100 శాతం పూర్తిగా పూడ్చేందుకు జీహెచ్ఎంసీ క్షేత్ర స్థాయిలో రోడ్ సేఫ్టీ డ్రైవ్ ను ముమ్మరం చేసింది డే, నైట్ కొనసాగుతున్న పనులు




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, అక్టోబర్ 14,2025: గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ట్రాఫిక్ జామ్ లు లేకుండా, నగర పౌరుల ప్రయాణం సజావుగా జరిగేలా చూసేందుకు ఉద్దేశించిన రోడ్డు సేఫ్టీ డ్రైవ్ ముమ్మరంగా సాగుతుంది.

వర్షాలు తగ్గుముఖం పట్టడంతో జీహెచ్ఎంసీ రోడ్డు సేఫ్టీ డ్రైవ్ మరింత వేగిరం చేసింది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ వంద శాతం గుంతలు పూడ్చడం పై ప్రత్యేక దృష్టి పెట్టారు.

రోడ్డు భద్రత చర్యలలో భాగంగా గుంతల పూడ్చివేత పనులు, క్యాచ్ పిట్ రిపేర్లు, రోడ్ల మరమ్మత్తు పనులు, ప్యాచ్ వర్క్ పనులు, కవర్ రీప్లేస్‌మెంట్‌లు, సెంట్రల్ మీడియన్ మరమ్మతులు నిరంతరంగా కొనసాగుతున్నాయి.

కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశాల మేరకు మేరకు జీహెచ్ఎంసీ మెయింటెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ క్షేత్ర స్థాయిలో డ్రైవ్ ను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.

అక్టోబర్ 13వ తేదీ నాటికీ నగరంలో మొత్తం 17,348 గుంతలు గుర్తించడం జరిగింది. వాటిలో 15,074 గుంతలకు మరమ్మతులు చేయడం జరిగింది. ఇప్పటి వరకు 788 క్యాచ్ పిట్స్ రిపేర్లు, 382 కవర్ రీప్లేస్‌మెంట్‌లు, 18 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు పూర్తి అయ్యాయి.



జోన్ల వారీగా వివరాలు:

ఎల్.బి.నగర్ జోన్‌లో 2,901 గుంతను, చార్మినార్ జోన్‌లో 2,328 ,ఖైరతాబాద్ జోన్‌లో 2,195, శేరిలింగంపల్లి జోన్‌లో 1,661, కూకట్‌పల్లి జోన్‌లో 2,419, సికింద్రాబాద్ జోన్‌లో 3,570 మొత్తం 15,074 గుంతలను పూడ్చడం జరిగింది.

వర్షాలు తగ్గుముఖం పట్టడంతో, నగర ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా , ట్రాఫిక్ జామ్ లు కాకుండా రోడ్డు మరమ్మత్తు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు.

# ఓట్ చోర్ చేసి మోదీ మూడోసారి ప్రధానమంత్రిఅయ్యారు

## రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావ్



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టారు.

మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సునీత రావ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటి రోజు రాష్ట్రంలో 82, 400 సంతకాల సేకరణ పత్రాలను గాంధీ భవన్ లో అందజేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావ్ మాట్లాడుతూ బీజేపీ, ఎన్నికల కమిషన్ కలసి దేశంలో ఓట్ చోర్ చేసారని మోడీ మూడోసారి ప్రధాన మంత్రి కావడానికి ఓట్ చోర్ కారణమని ఎన్నికల కమిషన్ బీజేపీ అనుబంధ సంఘంగా పని చేస్తున్నదని విమర్శించారు.

# “ఓటు చోరీ సిగ్నేచర్ క్యాంపెయిన్” శేర్లింగంపల్లి మహిళా కాంగ్రెస్ ప్రథమ స్థానం సాధించారు

## శేర్లింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్

**శేర్లింగంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** శేర్లింగంపల్లి మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా కొనసాగుతున్న “ఓటు చోరీ సిగ్నేచర్ క్యాంపెయిన్” రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన పొందింది. ఈ




క్యాంపెయిన్‌ను ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్క లాంబా ప్రారంభించగా, రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆధ్వర్యంలో గాంధీ భవన్లో గత వారం భారీ ఎత్తున కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో మరుసటి రోజే సిగ్నేచర్ క్యాంపెయిన్ ప్రారంభించబడింది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే శేర్లింగంపల్లి మహిళలు 9495 సంతకాలు సేకరించి నియోజకవర్గం రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ ఈ విజయానికి కృషి చేసిన బ్లాక్, మండల్, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మహిళా కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజల కోసం అగ్రస్థానంలో నిలుస్తుందని, ఇలాంటి ప్రజా ఉద్యమాలకు ముందుండి పనిచేస్తుందని పేర్కొన్నారు.

రంగారెడ్డి జిల్లా కూడా ఈ క్యాంపెయిన్‌లో 19,860 సంతకాలతో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినట్లు జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీజ్యోతి భీమ్ భరత్ తెలిపారు.

# సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 :** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్, లక్షెట్టిపేట మండల కేంద్రాలలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు,వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో అన్ని సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ గైర్హాజరు అయినట్లయితే, అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,వ్యక్తిగత పరిశుభ్రత పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. సెలవులు పూర్తిచేసుకుని తిరిగి పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్ లో సంప్రదించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యం తీసుకోవాలని తెలిపారు. అనంతరం10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యనభ్యసించి నీట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లాలో ఎం.బి.బి.ఎస్. సీటు సాధించిన విద్యార్థినిని స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 17న అతిథి అధ్యాపక పోస్టులకు ఇంటర్వ్యూలు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 14 :** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు ఈ నెల 17న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ షేరు శ్రీధర్,ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం లు తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో పీజీ లో 55 శాతం మార్పులు కలిగిన వారు అర్హులన్నారు. నెట్, సెట్ పీహెచ్డీ లతో బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి యొక్క సర్టిఫికెట్లతో 17న కళాశాలలో నిర్వహించే డెమో క్లాసులకు హాజరు కావాలన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com